తెలుగు దినపత్రిక

# డైలీ రిపోర్ట్

సోమవారం 05, ఆగస్టు 2024

ఎడిటర్: బక్క రవీందర్

www.dailyreporttelugu.com/



సమస్య ఏదైనా

దాని వెనుక ఎవరున్నా....
నిజాన్ని నిర్భయంగా చూపిస్తాం
మీకు తెలిసిన ప్రజల సమస్యలు
మాకు తెలియజేయండి.
ఇండిపెండెంట్ జర్నలిజానికి
వేదిక.. మీ డైలీ రిపోర్ట్
ఫోన్ నెంబర్
8501919707


**అమెరికా :** తెలంగాణకు పెట్టుబడులే లక్ష్యంగా అమెరికా చేరుకున్న సీఎం రేవంత్ రెడ్డికి ఘనస్వాగతం లభించింది.ఈ సందర్భంగా రేవంత్ మాట్లాడుతూ"కీలకమైన న్యూయర్క్ నగరం నుంచే పెట్టుబడుల సాధన పర్యటన ప్రారంభించడం సముచితంగా భావిస్తున్నాను. ప్రవాస భారతీయులైన ఇక్కడి మన తెలుగు సోదర సోదరీమణులు గుండెల నిండా ప్రేమ, ఆప్యాయతలతో మాకు స్వాగతం పలకడానికి విచ్చేశారు.మనందరినీ ఏకం చేసే ఒక కల.. తెలంగాణను మరింత గొప్పగా అభివృద్ధి చేసుకోవడం" అని పేర్కొన్నారు 11 రోజుల పర్యటనలో భాగంగా అమెరికాలోని పలు నగరాలు సహా దక్షిణ కొరియాలోని సియోల్‌లో సీఎం రేవంత్ రెడ్డి బృందం పర్యటించనుంది.

# మరింత గొప్పగా అభివృద్ధి చేసుకుందాం

- సీఎం రేవంత్
- అమెరికాలో బిజీబిజీగా సీఎం రేవంత్ అండ్ టీమ్.. పలు కంపెనీలతో ఒప్పందాలు
- న్యూయార్క్, వాషింగ్టన్, డల్లాస్, శాన్ ఫ్రాన్సిస్కో నగరాల్లో పర్యటన
- ఐటీ కంపెనీల రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొననున్న సీఎం రేవంత్
- అమెరికాలో రేవంత్ బృందానికి ఘన స్వాగతం ..





అమెరికాలోని న్యూయార్క్‌లో సీఎం రేవంత్ బృందానికి ప్రవాస భారతీయులు ఘనస్వాగతం పలికారు. న్యూయార్క్‌లో జరగబోయే కార్యక్రమంలో సీఎం రేవంత్ పాల్గొనబోతున్నారు. 11రోజుల పర్యటనలో భాగంగా అమెరికాలోని పలు నగరాలు సహా దక్షిణ కొరియాలోని సియోల్‌ను సీఎం రేవంత్ రెడ్డి బృందం పర్యటించనుంది. ఆగస్టు 14 వరకు ఈ పర్యటన కొనసాగనుంది. ఎనిమిది రోజులు అమెరికాలో, రెండు రోజులు దక్షిణ కొరియాలో రేవంత్ రెడ్డి అండ్ టీమ్ పర్యటించబోతోంది. రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను పెట్టుబడిదారులకు వివరించనున్నారు. ఆదివారం మంత్రి శ్రీధర్ బాబు అమెరికా బయలుదేరివెళ్లగా సోమవారం మరో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి యూఎస్ వెళ్లబోతున్నారు. వీరిద్దరు సీఎం బృందంతో కలుస్తారు. ఈ పర్యటనలో పలు కంపెనీలతో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందాలు చేసుకోనుంది. సీఎంగా బాధ్యతలు చేపట్టిన

మిగతా 2లో

# రూ.3 కోట్ల గంజాయి స్వాధీనం

- ఐదుగురు డ్రగ్స్ వ్యాపారులు అరెస్ట్
- కర్నాటక రాష్ట్రాలకు చెందిన అంతర్రాష్ట్ర డ్రగ్స్ వ్యాపారుల ముఠా గుట్టు రట్టు






**బాలానగర్ , ఆగస్టు 04(డైలీ రిపోర్ట్) :** ఐదుగురు డ్రగ్స్ వ్యాపారులు అరెస్ట్ ఒడిశా, కర్నాటక రాష్ట్రాలకు చెందిన అంతర్రాష్ట్ర డ్రగ్స్ వ్యాపారుల ముఠా గుట్టు రట్టు చేసి దాదాపు రూ.3 కోట్ల విలువైన 803 కిలోల ఎండు గంజాయితో పాటు ఇతర అక్రమాస్తులను శంషాబాద్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.ఒడిశా, కర్నాటక రాష్ట్రాలకు చెందిన అంతర్రాష్ట్ర డ్రగ్స్ వ్యాపారుల ముఠా గుట్టు రట్టు చేసి దాదాపు రూ.3 కోట్ల విలువైన 803 కిలోల ఎండు గంజాయితో పాటు ఇతర అక్రమాస్తులను శంషాబాద్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. శంషాబాద్ పోలీసులు, టీజీఏఎన్‌బీ (తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో)తో పాటు సైబరాబాద్ %యాు% బాలానగర్ బృందం ఈ ఆపరేషన్ నిర్వహించింది. కేసు వివరాలు శనివారం నిర్దిష్ట సమాచారంతో స్పెషల్ ఆపరేషన్స్ టీమ్( (SOT) బాలానగర్ బృందం శంషాబాద్ పోలీసులతో కలిసి ఒడిశా నుండి తెలంగాణ మీదుగా మహారాష్ట్రకు గంజాయిని తరలిస్తున్న ఐదుగురు అంతర్రాష్ట్ర మాదకద్రవ్యాల వ్యాపారులను పట్టుకున్నారు. నిందితులను సోమనాథ ఖరా (34), హరాడే సంజీవ్ విట్టల్ రెడ్డి (35), జగ సున, సంజీవ్ కుమార్ హెూల్లప్ప ఒకరే (48), సునీల్ ఖోస్లా (28)లుగా గుర్తించారు. ప్రధాన సరఫరాదారుల్లో ఒకరైన ఏపీలోని అరకు వాసి రాములు పరారీలో ఉన్నారు. మరో నిందితుడు ముంబయికి చెందిన సురేష్ మారుతీ పాటిల్, అతను రిసీవర్, ప్రధాన పెడ్లర్. 803 కిలోల గంజాయితో

మిగతా 2లో

# వయనాడు విలయాన్ని జాతీయ విపత్తుగా ప్రకటించాలని రాహుల్ డిమాండ్



**వయనాడు:** వయనాడు విషాదాన్ని జాతీయ విపత్తుగా ప్రకటించాలన్న రాహుల్‌గాంధీ డిమాండ్‌ను బీజేపీ తోసిపుచ్చింది. కేంద్ర ప్రభుత్వ విధానాల ప్రకారం జాతీయ విపత్తు అన్న అంశం లేదన్నారు మాజీ కేంద్రమంత్రి మురళీధరన్. వయనాడు జిల్లాలో మొత్తం 1208 ఇళ్లు ధ్వంసమయ్యాయి. ముండక్కాయ్‌లో 540 ఇళ్లు చూరాల్‌మాలలో 600 ఇళ్లు , అట్టామాలలో 60 ఇళ్లు ధ్వంసమయ్యాయి. 3700 ఎకరాల్లో పంటనష్టం జరిగినట్టు గుర్తించారు. రూ.21 కోట్ల మేర పంటనష్టం జరిగింది. కొండచరియలు విరిగిపడ్డ ఘటనలో మొత్తం 49 మంది చిన్నారులు గల్లంతుకావడం అంతులేని విషాదాన్ని మిగిల్చింది.వయనాడులో వరుసగా ఆరోరోజు సహాయక చర్యలు చురుగ్గా కొనసాగుతున్నాయి. ఆదివారం మరో నాలుగు మృతదేహాలు బయటపడ్డాయి. గల్లంతైన 206 మంది కోసం అణువణువు గాలిస్తున్నారు. కేంద్రమంత్రి సురేశ్ గోపి సహాయక చర్యలను పర్యవేక్షించారువరదల విలయంతో వణికిపోయిన కేరళ వయనాడ్‌లో 6వ రోజు సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ఇప్పటివరకు 361 మృతదేహాల వెలికితీశారు. ఆదివారం మరో నాలుగు మృతదేహాలు దొరికాయి. 206 మందికి పైగా స్థానికులు గల్లంతయ్యారు. వాళ్ల ఆచూకీ ఇంకా చిక్కడం లేదు. 11వందల మందిని రక్షించాయి రెస్క్యూ టీమ్స్. 200మంది ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో

మిగతా 2లో

# 2029లోనూ మేమే వస్తాం... మీరు అక్కడే ఉంటారు

- విపక్షాలకు అమిత్ షా కౌంటర్
- ఎన్డీయే సంఖ్యాబలంపై విపక్షాల విమర్శలు
- ఎన్డీయే కూటమి ఐదేళ్లు పూర్తి చేసుకుంటుందని అమిత్ షా స్పష్టీకరణ
- మళ్లీ విపక్షంలో కూర్చునేందుకు సిద్ధంగా ఉండండి అంటూ వ్యాఖ్యలు
- కూటమి పూర్తి కాలం అధికారంలో ఉంటుంది
- 2029లో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేది ఎన్‌డిఎయే
- అమిత్ షా స్పష్టీకరణ



**చండీగఢ్:** వచ్చే ఎన్నికల్లోనూ ఎన్డీయే కూటమి గెలుస్తుందని, ఇండియా కూటమి విపక్షంలోనే కూర్చుంటుందని కేంద్ర హెూంమంత్రి అమిత్ షా అన్నారు. చండీగఢ్ లో మణిమజ్ర 24ఐ7 నీటి సరఫరా ప్రాజెక్టు ప్రారంభోత్సవంలో అమిత్ షా ప్రసంగిస్తూ... 2029లోనూ మేమే అధికారంలోకి వస్తాం... మీరు మళ్లీ విపక్షంలోనే ఉండడానికి సిద్ధంగా ఉండండి అని వ్యాఖ్యానించారు. గత ఎన్నికలతో పోల్చితే ఇటీవలి ఎన్నికల్లో ఎన్డీయే బలం తగ్గడంపై విపక్షాలు చేస్తున్న వ్యాఖ్యలకు అమిత్ షా పైవిధంగా బదులిచ్చారు. "కొన్ని సీట్లు వచ్చినందుకే గెలిచినట్టు భావించుకుంటున్నారు. గత మూడు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఎన్ని సీట్లు వచ్చాయో... అంతకంటే ఎక్కువ సీట్లను బీజేపీ ఇటీవల ఎన్నికల్లో గెలుచుకుందన్న విషయం గుర్తించాలి. ప్రతిపక్ష కూటమి సాధించిన సీట్ల కంటే, ఎన్డీయే కూటమిలోని ఒక పార్టీ (బీజేపీ) సాధించిన సీట్లే ఎక్కువ అని వారికి తెలియడంలేదు. ప్రతిపక్షాలకు

మిగతా 2లో

# మరిన్ని పెట్టుబడులు తీసుకురండి



**హైదరాబాద్:** పెట్టుబడుల ఆకర్షణే లక్ష్యంగా విదేశీ పర్యటనకు వెళ్లిన రేవంత్ రెడ్డి బృందానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ 'ఆల్ ది బెస్ట్' చెప్పారు. రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబులను ట్యాగ్ చేస్తూ ఆల్ ది బెస్ట్ చెప్పారు. కొన్ని మీడియా సంస్థలు ఇచ్చిన సీఎం బృందం షెడ్యూల్‌ను తాను చూశానన్నారు. ఏళ్లుగా ఎంతో కష్టపడి తాము పట్టుదలతో సంబంధాలను పెంపొందించామని, ఇప్పుడు ఈ ప్రభుత్వం ప్రముఖ కంపెనీల నుంచి పెట్టుబడులు ఆకర్షిస్తున్నందుకు సంతోషంగా ఉందన్నారు. ఇప్పటికే ఉన్న కంపెనీలు విస్తరణకు ఆసక్తి చూపిస్తున్నాయంటే ఇందుకు తెలంగాణ పారిశ్రామిక విధానాలు, విజయాలే నిదర్శనమని

మిగతా 2లో

- రేవంత్‌కు కేటీఆర్ విషెస్
- విదేశీ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డికి కేటీఆర్ 'ఆల్ ది బెస్ట్'
- పెట్టుబడుల ఆకర్షణే లక్ష్యంగా విదేశీ పర్యటనకు వెళ్లిన సీఎం బృందం
- కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి అనుకూలమైన వ్యవస్థను రూపొందించామన్న కేటీఆర్
- రాజకీయాలు పక్కన పెట్టి, తెలంగాణ ఫస్ట్ అనేదే తమ నినాదమని వ్యాఖ్య

# మధ్యప్రదేశ్‌లో విషాదం...



- షాపూర్‌లోని హర్దౌల్ బాబా ఆలయంలో ఘటన
- చిన్నారులందరూ 15 ఏళ్ల లోపు వారే
- మృతుల కుటుంబాలకు రూ. 4 లక్షల ఆర్థిక సాయం
- ఇటీవల రేవా జిల్లాలో గోడ కూలి నలుగురు చిన్నారుల మృత్యువాత

2

# అప్రమత్తంగా ఉండాలి

- కేంద్ర నిఘా వర్గాల హెచ్చరికలు
- రద్దీ ప్రదేశాల్లో నిఘా..
- స్పెషల్ డ్రైవ్..



2లో

# మళ్లీ అట్టుడుకుతున్న బంగ్లాదేశ్...



- తాజా ఘర్షణల్లో 72 మంది మృతి
- బంగ్లాదేశ్‌లో మరోసారి రిజర్వేషన్ వ్యతిరేక జ్వాలలు
- సిరాజ్ గంజ్ పోలీస్ స్టేషన్ పై దాడి... 12 మంది పోలీసుల మృతి
- దేశవ్యాప్తంగా నిరవధిక కర్ఫ్యూ విధించిన బంగ్లాదేశ్ ప్రభుత్వం

2

# మరింత గొప్పగా అభివృద్ధి చేసుకుందాం

తర్వాత పెట్టుబడుల కోసం రేవంత్‌రెడ్డి విదేశాల్లో పర్యటించడం ఇది రెండోసారి. ఈ నెల తొమ్మిది వరకు న్యూయార్క్, వాషింగ్టన్, డల్లాస్, శాన్ ఫ్రాన్సిస్కో నగరాల్లో పర్యటించి పలువురు పారిశ్రామిక దిగ్గజాలతో సీఎం రేవంత్ భేటీ అవుతారు. అమెరికాలోని ప్రవాస భారతీయులతోనూ సమావేశమవుతారు. ఈ నెల 5న న్యూయార్క్‌లోని కాగ్నిజెంట్, ఆర్సీఎం, టిబిసి, కార్నింగ్, జోయిటస్ సహా పలు సంస్థల ప్రతినిధులతో సీఎం రేవంత్ భేటీ అవుతారు. 6న పెప్సికో, హెచ్‌సిఏ ఉన్నతాధికారులతో సమావేశమైన తరువాత న్యూయార్క్ నుంచి వాషింగ్టన్ వెళతారు. వాషింగ్టన్‌లో ఐటీ సేవల సంస్థలు నిర్వహించే రౌండ్ టేబుల్ సమావేశంలో సీఎం రేవంత్ పాల్గొంటారు. ఇక్కడ ప్రపంచ బ్యాంకు అధ్యక్షుడితో సమావేశమవుతారు.

అనంతరం డల్లాస్‌కు వెళ్తారు. ఈ నెల 7న ఛార్లెస్ స్క్వాబ్ హెడ్, మహాత్మాగాంధీ మెమోరియల్ ప్లాజాను సందర్శిస్తారు. 8న కాలిఫోర్నియాలో ట్రినెట్ సీఈఓ, ఆరమ్, ఆమ్జెన్, రెనెసాస్, అమాట్ సంస్థల ప్రతినిధులతో సమావేశమవుతారు. సెలెక్ట్ టెక్ యూనికారన్స్ ప్రతినిధులతో మాట్లాడతారు. సెమీ కండక్టర్ రంగానికి చెందిన పలు సంస్థలతో రౌండ్ టేబుల్ భేటీలోనూ సీఎం రేవంత్ పాల్గొంటారు. ఈ నెల 9న గూగుల్ సీనియర్ ప్రతినిధులతో సిఎం రేవంత్ భేటీ ఉండనుంది. స్టాన్ ఫోర్డ్ బయోడిజైన్ సెంటర్‌ను సీఎం రేవంత్ సందర్శిస్తారు. అమెజాన్ వైస్ ప్రెసిడెంట్, జెడ్ స్కేలర్ సీఈఓ, ఎనోవిక్స్, మోనార్క్ ట్రాక్టర్స్, థెర్మోఫిషర్ సైంటిఫిక్ ప్రతినిధులను సీఎం రేవంత్ కలుస్తారు. ఈ నెల 10న అమెరికా నుంచి బయలుదేరి 11న దక్షిణ కొరియా సియోల్‌కు చేరుకుంటారు.

12న సియోల్‌లో యూయూ ఫార్మా, కొరియన్ ఫెడరేషన్ ఆఫ్ టెక్స్‌టైల్స్ ఇండస్ట్రీ, ఎల్ఎస్ హోల్డింగ్స్, హ్యుందాయ్ మోటార్స్ ప్రతినిధులు సహా ఆ దేశ ఉన్నతాధికారులతో భేటీ అవుతారు. 13న హాన్ రివర్ ప్రాజెక్టుపై డిప్యూటీ మేయర్ జూ యంగ్ టాయ్తోతో సీఎం భేటీ ఉంటుంది. 14న రేవంత్ బృందం హైదరాబాద్‌కు తిరుగు ప్రయాణం అవుతుంది. దక్షిణ కొరియా పర్యటనలో సామ్‌సంగ్, ఎల్జీ సంస్థల ప్రతినిధులతోనూ ముఖ్యమంత్రి బృందం చర్చలు జరపనుంది. అమెరికా పర్యటనలో ఉన్న సీఎం రేవంత్‌కు కేటీఆర్ శుభాకాంక్షలు తెలిపారు. పెట్టుబడుల ఆకర్షణలో రేవంత్ విజయం సాధించాలని ఆకాంక్షించారు. పార్టీలకతీతంగా తెలంగాణ అభివృద్ధి ముఖ్యమన్నారు కేటీఆర్.

తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అమెరికా పర్యటనకు వెళ్లారు. శనివారం ప్రారంభమైన ఆయన ప్రయాణం ఆదివారం తెల్లవారుజామున అమెరికా చేరుకున్నారు. ఈ సందర్భంగా న్యూయార్క్‌లో సీఎం రేవంత్ బృందానికి స్వాగతం పలికారు. కాగా ,సీఎం రేవంత్ రెడ్డి 10 రోజుల పాటు అమెరికాలో పర్యటించనున్నారు. ఈరోజు న్యూయార్క్‌లో ఎన్ఆర్ఐలతో రేవంత్ భేటీ కానున్నారు. ఇక్కడి పర్యటన అనంతరం రేవంత్ బృందం దక్షిణ కొరియాకు వెళ్లనుంది. తెలంగాణ రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడమే లక్ష్యంగా సీఎం రేవంత్ విదేశీ పర్యటన షెడ్యూల్ కొనసాగుతుందని ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. న్యూజెర్సీ, వాషింగ్టన్ డీసీ, న్యూయార్క్, శాన్ ఫ్రాన్సిస్కో, దక్షిణ కొరియాలోని సియోల్‌లలో రేవంత్ బృందం పర్యటించనుంది. ఇవాల్టి నుంచి సుమారు 10 రోజులు విదేశీ పర్యటలో సీఎం రేవంత్ రెడ్డి బిజీ బిజీగా ఉండనున్నారు. ఈ నెల 4న న్యూజెర్సీలో ప్రవాస తెలంగాణా ప్రజలతో జరిగే సమావేశంలో ఈ బృందం పాల్గొంటుంది. ‌5, 6 తేదీల్లో న్యూయార్క్‌లో వ్యాపార, వాణిజ్య సంస్థల ప్రతినిధులతో సమావేశమై రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ఉన్న అవకాశాలపై చర్చిస్తారు. 6న పెప్సీకో, హెచ్‌సీఏ కంప్యూటర్స్ ప్రతినిధులతో సమావేశమవుతారు.

మధ్యాహ్నం వాషింగ్టన్ డీసీకి చేరుకుని అక్కడి ప్రపంచ బ్యాంకు ప్రతినిధులతో సమావేశం కానున్నారు. 7న డల్లాస్‌లో వ్యాపార సంస్థల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించనున్నారు. అదే రోజు అక్కడి గాంధీ స్మారక కేంద్రాన్ని సందర్శిస్తారు. 8వ తేదీన యాపిల్ తయారీ బృందం, ట్రైనెట్ సీఈవో, ఇతర వ్యాపార సంస్థల ప్రతినిధులు సమావేశమై చర్చించనున్నారు. 9వ తేదీన గూగుల్, అమెజాన్ తదితర కంపెనీల ప్రతినిధులతో సమావేశం కానున్నారు. సాయంత్రం శాన్ ఫ్రాన్సిస్కోలో జరిగే ప్రవాస తెలంగాణుల సమావేశంలో వీరు పాల్గొంటారు.

10న శాన్ ఫ్రాన్సిస్కో నుంచి బయలుదేరి 11న దక్షిణ కొరియా రాజధాని సియోల్ చేరుకుంటుంది. 12, 13 తేదీల్లో ఎల్ జీ, శాంసంగ్ తదితర వ్యాపార సంస్థల ప్రతినిధులతో సమావేశమై పెట్టుబడి అవకాశాలపై చర్చిస్తారు. ‌13వ తేదీ రాత్రి 11.50 గంటలకు సియోల్ బయలుదేరి..14వ తేదీ ఉదయం 10.50 గంటలకు హైదరాబాద్ చేరుకుంటారు.

# 2029లోనూ మేమే వస్తాం... మీరు అక్కడే ఉంటారు

చెందిన మిత్రులకు ఓ విషయం చెబుతున్నాను... ఎన్డీయే సర్కారు ఐదేళ్లు పూర్తి చేసుకోవడమే కాదు... మళ్లీ అధికారంలోకి వస్తుంది. అందుకే విపక్షంలో ఉంటూ సమర్థంగా ఎలా పనిచేయాలో నేర్చుకోండి" అంటూ అమిత్ షా హితవు పలికారు. అంతేకాదు, ప్రతిపక్షాలు ఏదో మాట్లాడుతుంటాయి, అనిశ్చితి సృష్టించాలన్నదే ఆ పార్టీల ప్రయత్నం... మీరు ఆందోళన చెందవద్దు అంటూ బీజేపీ శ్రేణులను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. కేంద్రంలోని ఎన్‌డిఎ ప్రభుత్వం బలం గురించి ప్రశ్నలు లేవదీస్తున్నందుకు ప్రతిపక్షాలను కేంద్ర హోమ్ శాఖ మంత్రి అమిత్ షా ఆదివారం తూర్పారబట్టారు. ఎన్‌డిఎ తన పదవీ కాలాన్ని పూర్తి చేసుకోవడమే కాకుండా 2029లో తిరిగి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని ఆయన విస్పష్టంగా ప్రకటించారు. 24/7 మణిమజ్రా నీటి సరఫరా ప్రాజెక్టుకు ప్రారంభోత్సవం చేసిన అనంతరం సభలో ప్రసంగిస్తూ అమిత్ షా ఆ వ్యాఖ్యలు చేశారు. 'ప్రతిపక్షాలు ఏమి చెప్పదలచుకున్నా మీకు కలవరం అనవసరమని హామీ ఇవ్వదలిచాను.

2029లో కూడా ఎన్‌డిఎ (అధికారంలోకి) వస్తుంది, (నరేంద్ర) మోడీజీ వస్తారు' అని అమిత్ షా చెప్పారు. 'ఏవో కొన్ని విజయాలతో తాము ఎన్నికల్లో గెలిచామని వారు (ప్రతిపక్షాలవారు) భావిస్తున్నారు. మూడు ఎన్నికల్లో కాంగ్రెస్‌కు లభించిన సీట్ల సంఖ్య కన్నా ఎక్కువగానే బిజెపి ఈ ఎన్నికల్లో (2024 లోక్‌సభ ఎన్నికలు) గెలిచిందని వారికి తెలియదు. వారికి ఆ విషయం తెలియదు. ఎన్‌డిఎలోని ఒకే ఒక సభ్య పక్షం బిజెపికి వారి మొత్తం కూటమికి గల మొత్తం సీట్ల సంఖ్య కన్నా ఎక్కువ సీట్లు ఉన్నాయి. అస్థిరత సృష్టించాలని అనుకుంటున్న ఆ నేతలు ఈ ప్రభుత్వం నడవదని పదే పదే అంటున్నారు' అని హోమ్ శాఖ మంత్రి చెప్పారు.

'ఈ ప్రభుత్వం తన ఐదు సంవత్సరాల పదవీ కాలాన్ని పూర్తి చేయడమే కాకుండా తదుపరి పదవీ కాలం కూడా ఈ ప్రభుత్వానిదేనని ప్రతిపక్ష మిత్రులకు హామీ ఇవ్వదలిచాను. ప్రతిపక్షంలో కూర్చునేందుకు సిద్ధంగా ఉండండి, ప్రతిపక్షంలో సమర్థంగా పని చేయడం నేర్చుకోండి' అని అమిత్ షా అన్నారు.

## అప్రమత్తంగా ఉండాలి

**హైదరాబాద్:** రాష్ట్రంలో ఉగ్రకుట్రలపై అప్రమత్తంగా ఉండాలని కేంద్ర నిఘా(ఐబి) వర్గాలు ముందస్తు హెచ్చరికలు చేశాయి. ఈనెల 15న స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా అప్రమత్తంగా ఉండాలని కేంద్ర ఇంటెలిజెన్స్ వర్గాలు దేశ వ్యాప్తంగా ఉగ్ర ప్రభావిత రాష్ట్రాలకు ముందస్తు హెచ్చరికలు చేశాయి. ఇందులో భాగంగా ఉగ్రవాద ప్రభావిత రాష్ట్ర పోలీసులు ముందస్తు చర్యలు చేపట్టాలని ఇంటెలిజెన్స్ బ్యూరో పలు సూచనలు చేసింది. ఈ నేపథ్యంలో రాష్ట్ర పోలీసులు, ఇంటెలిజెన్స్ వర్గాలు అప్రమత్తమైయ్యాయి. ముఖ్యంగా రాష్ట్ర పోలీసులు, ఎన్ఐఎ వర్గాలు ఉగ్రమూలాలపై ప్రత్యేక నిఘా సారిస్తున్నారు. కేంద్ర హెచ్చరికలతో రాష్ట్రంలో పంద్రాగస్టు వేడుకలను భారీ భద్రత నడుమ నిర్వహించనున్నారు. కేంద్ర నిఘా వర్గాల ఆదేశాల మేరకు రాష్ట్రంలోని పర్యాటక ప్రాంతాలు, వీవీఐపీలు ఉండే ప్రదేశాల్లో పోలీసులు ప్రత్యేక నిఘా సారిస్తున్నారు. ఈక్రమంలో శంషాబాద్ ఎయిర్‌పోర్టు, రైల్వేస్టేషన్లు, బస్‌స్టేషన్లు, రద్దీ ప్రదేశాల్లో నిఘా అధికం చేశారు. ఇక స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా బెలూన్లు, డ్రోన్లు ఎగురవేయకుండా నిషేధం విధించడంతో పాటు అత్యాధునిక సీసీ కెమెరాలతో భద్రతను కట్టు దిట్టం చేశారు. నెల 15 స్వాతంత్ర్య దినోత్సవాల వేడుకలలో ఉగ్ర కుట్ర జరిగే అవకాశం ఉందన్న అనుమానంలో భాగంగా దేశంలోని కేరళ, బెంగళూరు, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో రాష్ట్రాలలో స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నామని ఎన్ఐఎ అధికారులు వివరిస్తున్నారు, నగరంలో ఐసిస్ కార్యకలాపాలు రహస్యంగా జరుగుతున్నాయన్న సమాచారం అందుకున్న ఎన్ఐఏ సైతం తనదైన శైలిలో రాష్ట్రంలోని అనుమానితులపై నిఘా సారిస్తున్నారు.

## మళ్లీ అట్టుడుకుతున్న బంగ్లాదేశ్...

**బంగ్లాదేశ్ :** ంబంగ్లాదేశ్‌లో మరోసారి రిజర్వేషన్ వ్యతిరేక అల్లర్లు భగ్గుమన్నాయి. తాజా హింసలో 72 మంది మృతి చెందారు. అధికార పార్టీ మద్దతుదారులకు, నిరసనకారులకు మధ్య ఘర్షణలు చెలరేగాయి. మరణించినవారిలో 14 మంది పోలీసులు ఉన్నారు. వీరిలో 13 మంది పోలీసులు సిరాజ్ గంజ్ పోలీస్ స్టేషన్ పై జరిగిన దాడిలో మరణించారు. 1971లో బంగ్లాదేశ్ విముక్త పోరాటం జరగ్గా... ఆ పోరులో అమరులైన వారి కుటుంబ సభ్యులకు 30 శాతం రిజర్వేషన్లు కల్పించారు. అయితే, ఈ రిజర్వేషన్లు ఎత్తివేసి ప్రతిభ ఆధారంగా ఉద్యోగాల భర్తీ చేయాలని బంగ్లాదేశ్ లోని ప్రధాన నగరాల్లో నిరసనకారులు రోడ్లెక్కారు. ఢాకా యూనివర్సిటీ విద్యార్థుల నేతృత్వంలో పెద్ద ఎత్తున ఆందోళనలు జరుగుతున్నాయి. ఇటీవలి వరకు ఆందోళనకారులకు, పోలీసులకు మధ్య జరిగిన ఘర్షణల్లో 100 మంది వరకు మృతి చెందారు. తాజాగా, మరోసారి ఘర్షణలు చెలరేగడంతో బంగ్లాదేశ్‌లో నిరవధిక కర్ఫ్యూ విధించారు.

## రూ.3 కోట్ల గంజాయి స్వాధీనం






పాటు, కెమికల్ డ్రమ్ములు ఉన్న డీసీఎం కంటైనర్, ఒక ఫోర్ వీలర్, ఏడు మొబైల్ ఫోన్‌లను కూడా పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఇవన్నీ రూ.2,94,75,000 (కిలో రూ. 35,000). ఒక్క గంజాయి విలువ రూ.2,81,05,000. పోలీసులు ఎలా పట్టుకున్నారంటే.. నిందితుడు సోమనాథ ఖరా ఒడిశా నివాసి. అతను రాము (ప్రధాన సరఫరాదారు) కింద పని చేస్తున్నాడు. సోమనాథ ఖరా డ్రైవర్లను ఎంగేజ్ చేయడం ద్వారా నిషిద్ధ గంజాయిని కొనుగోలుదారులకు పంపిణీ చేసేవాడు. కర్ణాటక రాష్ట్రం బీదర్‌కు చెందిన సంజీవ్‌కుమార్‌కు సంజీవ్ విట్టల్‌రెడ్డిని పరిచయం చేశాడు. వీరు %ణజవీ% కంటైనర్ డ్రైవర్లు, సంజీవ రెడ్డికి %ణజవీ% కంటైనర్ ఉంది. వారు వివిధ వస్తువులను రాష్ట్రాలకు రవాణా చేసేవారు. ఒడిశా నుంచి మహారాష్ట్రకు కమీషన్ ప్రాతిపదికన తమ డీసీఎం కంటైనర్‌లో ఎండు గంజాయి రవాణా చేసేందుకు సోమనాథ ఖరా హరాడే సంజీవ్‌తో ఒప్పందం చేసుకున్నాడు. అతను వైజాగ్, దాని సమీప ప్రాంతాలకు వస్తువులను డెలివరీ చేయడానికి వచ్చినప్పుడల్లా తనకు తెలియజేయమని సోమనాథ ఖరా సంజీవ్‌కు సూచించాడు. (జులై 30న పటాన్‌చెరు నుంచి వైజాగ్‌కు ఆహార పదార్థాలను రవాణా చేసేందుకు ఆర్డర్ వచ్చి, సంజీవ్‌కుమార్ హోలప్పతో కలిసి వైజాగ్‌కు తీసుకెళ్లి డి-మార్ట్, గాజువాక, వైజాగ్‌లో ఆహార పదార్థాలను డెలివరీ చేశాడు. ఈలోగా, అతను గంజాయిని రవాణా చేసి, తన %ణజవీ% కంటైనర్‌లో పటాన్‌చెరులోని సురేష్ పాటిల్ (రిసీవర్)కి అందించాలని సంజీవ్‌ను ఆదేశించాడు. అనంతరం మరో వాహనంలో సురేశ్ పాటిల్ మహారాష్ట్రకు గంజాయిని తరలించేవాడు. ఆగస్ట్ 1న సంజీవ వైజాగ్‌లోని అలవీర యానిమల్ హెల్త్ లిమిటెడ్ %జీచ్రూజ రాజ్గు% పర్వాడ నుండి రసాయన ద్రావకాలను లోడ్ చేశాడు. అదే రోజు సోమనాథ ఖరా తన స్నేహితులు జగ సున, సునీల్ ఖోస్లాతో కలిసి కారును అద్దెకు తీసుకుని విజయనగరం గొట్లాం ప్రాంతానికి వచ్చి 26 ఎండు గంజాయి గన్నీ బ్యాగులను డీసీఎం కంటైనర్‌లో ఎక్కించిన సంజీవరెడ్డికి అందించాడు. ద్రావకం డ్రమ్ముల కింద గంజాయిని ఉంచాడు. అక్కడి నుండి సోమనాథ ఖరా, అతని స్నేహితులు సురక్షితమైన ప్రయాణం కోసం తమ కారులో %ణజవీ% కంటైనర్‌ను పైలట్ చేశారు. సిసి కెమెరాలు లేకుండా టోల్ గేట్‌ల వద్దకు వెళ్లే ముందు డ్రైవర్లు వాహనాల నంబర్ ప్లేట్‌లను తొలగిస్తారు. వాహనాల ఫాస్ట్ ట్యాగ్‌ల సహాయంతో వారు టోల్ గేట్లను దాటేవారు. ప్రతి టోల్ గేట్ దాటిన తర్వాత వాహనాలకు నంబర్లు ఫిక్స్ చేస్తారు. పెద్ద గోల్కొండ ఓఆర్ఆర్ జంక్షన్ సమీపంలో సైబరాబాద్, బాలానగర్ బృందం, శంషాబాద్ పోలీసులు వారిని అదుపులోకి తీసుకున్నారు.

## వయనాడు విలయాన్ని జాతీయ విపత్తుగా ప్రకటించాలని రాహుల్ డిమాండ్

కేంద్రమంత్రి సురేష్ గోపి పర్యటించారు. సహాయ చర్యలు పర్యవేక్షించారు. రిలీఫ్ క్యాంప్‌లో ఉన్న ప్రజలు తీవ్ర మానసిక ఒత్తిడికి గురవుతున్నారు. ఏ క్షణం ఏం జరుగుతుందోనన్న భయం వాళ్లను వెంటాడుతోంది. రిలీఫ్ క్యాంప్‌లో ఉన్న వాళ్లందరికి కౌన్సెలింగ్ ఇప్పిస్తామన్నారు కేంద్రమంత్రి సురేశ్ గోపి."బాధితులకు అన్ని విధాలుగా అండగా ఉంటాం.. రిలీఫ్ సెంటర్లలో ఉన్న వాళ్లు తీవ్ర మానసిక ఒత్తిడికి గురవుతున్నారు. వాళ్లందరికి కౌన్సెలింగ్ ఇస్తాం.. వీలైనంత త్వరగా పునరావాసం కల్పిస్తాం. సామాజిక కార్యకర్తలు , స్వచ్ఛంధ సంస్థలు , సైకాలిజస్ట్‌ల సాయం తీసుకుంటాం. అప్పుడే బాధితులకు న్యాయం జరుగుతుంది" అని ఆయన తెలిపారువరద ప్రభావిత ప్రాంతాలు, కొండచరియలు విరిగిపడిన చోట.. అడ్వాన్స్ రాడార్స్, డ్రోన్స్, హెవీ మిషన్స్ ఉపయోగిస్తున్నారు రెస్క్యూ సిబ్బంది. చలియార్ నదీ తీరంలో 40 కిలోమీటర్ల మేర సెర్చ్ ఆపరేషన్ కొనసాగుతోంది. మలప్పురంలోని నీలాంబర్ ప్రాంతంలో చాలా మృతదేహాలు దొరికాయి. చలియార్ రివర్‌లో 73 మృతదేహాలు, 132 బాడీ పార్ట్స్ గుర్తించారు. దొరికిన మృతదేహాల్లో 37 పురుషులు, 29 మహిళలు, ముగ్గురు బాలురు, 4 బాలికలు ఉన్నారన్నారు మలప్పురం అధికారులు. డాగ్ స్క్వాడ్, ఆర్మీ, నేవీ, కోస్ట్‌గార్డ్, స్పెషల్ ఆపరేషన్ గ్రూప్, మద్రాస్ ఇంజినీరింగ్ గ్రూప్, పోలీసులు, అటవీ, ఫైర్ సిబ్బంది సహాయక చర్యల్లో పాల్గొంటున్నారు. అణువణువు జల్లెడ పడుతున్నారు. కొండ ప్రాంతాల్లో చిక్కుకున్న ఓ కుటుంబాన్ని తాళ్ల సాయంతో కిందకు తీసుకొచ్చారు. ఇంకా ఎవరైనా కొండల్లో చిక్కుకున్నారా అని.. డ్రోన్స్ సాయంతో వెతుకుతున్నారు. మరోవైపు.. ఇళ్ల చుట్టూ చేరిన వరద, చెత్తా చెదారాన్ని తొలగించే పనిలో నిమగ్నం అయ్యారు సహాయక సిబ్బంది. వయనాడు బాధితులకు తమ నెల జీతం సాయంగా ప్రకటించారు ఎమ్మెల్యేలు. చిరంజీవి , రామ్‌చరణ్ రూ.కోటి విరాళాన్ని ప్రకటించారు. టాలీవుడ్ నటుడు అల్లు అర్జున్ కూడా సీఎం రిలీఫ్‌ఫండ్‌కు రూ.25 లక్షల చెక్‌ను పంపించారు. త్వరలో వయనాడులో డ్రోన్ సర్వే నిర్వహిస్తారు. కూలిన ఇళ్లను గుర్తించేందుకు డ్రోన్ సర్వే చేపడుతున్నారు. పాత ఫోటోల ఆధారంగా ఈ సర్వే జరుగుతుంది. వయనాడు ప్రజలకు మరో కష్టం ఎదురయ్యింది. విలయ జరిగిన ప్రదేశంలో దొంగతనాలు కలకలం రేపుతున్నాయి. జనం లేని ఇళ్లలో దొంగలు పడుతున్నారు. ఈ విషయం తెలిసిన బాధితులు పునరావాస కేంద్రాల నుంచి తమ ఇళ్లకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. చాలా మంది బాధితులు తమ ఇళ్లలో దొంగతనాలు జరిగాయంటూ పోలీసులకు ఫిర్యాదులు చేస్తున్నారు. రాత్రి సమయాల్లో దొంగతనాలకు పాల్పడే వారిని గుర్తించి శిక్షించాలంటూ కోరుతున్నారు. దీంతో విలయ ప్రాంతాలలో పోలీసులు రాత్రి సమయంలో పెట్రోలింగ్ నిర్వహిస్తున్నారు. చూరల్మల, ముండక్కై సహా విపత్తు ప్రభావిత ప్రాంతాల్లో పోలీసు గస్తీని ఏర్పాటు చేసినట్టు పోలీసులు తెలిపారు. అనుమతి లేకుండా రాత్రి సమయాల్లో బాధిత ప్రాంతాల్లోకి లేదా బాధితుల ఇళ్లలోకి ఎవరైనా ప్రవేశిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనుమతి లేకుండా రెస్క్యూ ఆపరేషన్ల పేరుతో గానీ, ఇతర కారణాలతో ఇళ్లలోకి ప్రవేశించడానికి వీలులేదని స్పష్టం చేశారు. కొండచరియలు విరిగిపడడంతో భద్రత కోసం తమ ఇళ్లను విడిచిపెట్టి సురక్షిత ప్రాంతాలకు వెళ్లామని, తర్వాత ఇంటికి వెళ్లి చూస్తే తలుపులు పగలగొట్టి ఉంటున్నాయని బాధితులు వాపోతున్నారు. వయనాడ్ విధ్వంసానికి మనిషి దురాశే ప్రధాన కారణమని లండన్ ఇంపీరియల్ కాలేజ్ రీసెర్చ్ అభిప్రాయపడింది. వయనాడ్, ఇడుక్కి జిల్లాల్లో కొండ ప్రాంతాలపై నిర్మాణాలు విపరీతంగా పెరిగిపోవడమే పెను సమస్యగా పరిణమించిందనీ.. దాంతో ఒకప్పుడు చల్లగా ఉండే వయనాడ్ ప్రాంతం ఇప్పుడు వేడిగా, పొడిగా మారిపోయిందని తెలిపింది. వేసవిలో తీవ్రమైన ఎండలు, వర్షాకాలంలో మితిమీరిన వానలు పరిపాటిగా మారాయని అన్నారు.

## మరిన్ని పెట్టుబడులు తీసుకురండి

తెలంగాణ ఆర్థికాభివృద్ధికి అనుకూలమైన పర్యావరణ వ్యవస్థను రూపొందించినట్లు తెలిపారు. తాము టీఎస్-ఐపాస్ వంటి అనేక వినూత్న విధానాలు తీసుకువచ్చామని గుర్తు చేశారు. భౌతిక, సామాజిక మౌలిక సదుపాయాలలో గణనీయమైన పెట్టుబడులు పెట్టామన్నారు. గత దశాబ్దంలో, ఈ ప్రయత్నాల ఫలితంగా రూ.4,00,000 కోట్లకు పైగా పెట్టుబడులను ఆకర్షించినట్లు తెలిపారు. దీంతో పాటు వివిధ రంగాల్లో 24 లక్షలకు పైగా ప్రైవేట్ రంగ ఉద్యోగాలను సృష్టించామన్నారు. రాజకీయాలు పక్కన పెట్టి, 'తెలంగాణ ఫస్ట్' అనేదే తమ నినాదం అన్నారు. ప్రస్తుత ప్రభుత్వం ప్రత్యక్ష పెట్టుబడులను తీసుకురావాలని ఆకాంక్షించారు. అలాగే బీఆర్ఎస్ నిర్మించిన బలమైన పునాదిని కొనసాగించాలని కోరుకుంటున్నానని పేర్కొన్నారు. పెట్టుబడుల ఆకర్షణ కోసం అమెరికాతో పాటు దక్షిణ కొరియాలో పర్యటించేందుకు బయలుదేరి వెళ్లిన తెలంగాణ ప్రతినిధి బృందానికి బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు ఆధ్వర్యంలో భారీ ప్రతినిధి బృందం పెట్టుబడుల కోసం బయలుదేరిన నేపథ్యంలో పెట్టుబడుల ఆకర్షణలో విజయం సాధించాలని ఆకాంక్షించారు. గత పది సంవత్సరాలలో ఉత్తమ ప్రభుత్వ ఆధ్వర్యంలో అనేక మల్టీ నేషనల్ కంపెనీలు ప్రపంచ దిగ్గజ సంస్థలను హైదరాబాద్‌కి తీసుకురాగలిగామని, ఈ సందర్భంగా ఆయా కంపెనీలతో తెలంగాణకు ప్రత్యేక అనుబంధం ఏర్పరచగలిగిగమని పేర్కొన్నారు. తెలంగాణలో ఇప్పటికే కార్యకలాపాలు నిర్వహిస్తున్న అనేక దిగ్గజ కంపెనీలతో రాష్ట్రంలో బలమైన వ్యాపార బంధాన్ని ఏర్పరచగలిగామన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న అద్భుతమైన వ్యాపార వాణిజ్య విధానాలు, టిఎస్ ఐపాస్ వంటి అనుమతుల ప్రక్రియ వంటి వాటి వలన ఇప్పటికే తెలంగాణకు తాము తీసుకువచ్చిన కంపెనీలు తమ విస్తరణ ప్రణాళికలో కూడా తెలంగాణ రాష్ట్రానికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు కెటిఆర్ తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ ఆధ్వర్యంలో 10 సంవత్సరాలలో పాలసీలపరమైన విప్లవాత్మక నిర్ణయాలతో పాటు, మౌలిక వసతుల కల్పన ద్వారా తెలంగాణకు పెట్టుబడుల ఆకర్షణలో ప్రత్యేక స్థానాన్ని కల్పించగలిగామని చెప్పారు. గత పది సంవత్సరాలలో తెలంగాణ రాష్ట్రానికి నాలుగు లక్షల కోట్లకు పైగా పెట్టుబడులను తీసుకురావడంలో పాటు ప్రైవేటు రంగంలో 24 లక్షల మందికి ఉపాధి వకాశాలను సృష్టించగలిగామని తెలిపారు. ముఖ్యమంత్రి ప్రతినిధి బృందం ఇలాంటి కంపెనీలతో మరోసారి చర్చలు నిర్వహిస్తున్న నేపథ్యంలో తెలంగాణకు మరిన్ని పెట్టుబడులు వస్తాయని కెటిఆర్ ఆకాంక్షించారు. తమ పార్టీకి రాజకీయాలకు అతీతంగా కేవలం తెలంగాణనే తమ ప్రథమ ప్రాధాన్యతగా ఉంటుందని స్పష్టం చేశారు. ప్రస్తుత ప్రభుత్వం తాము దశాబ్దకాలంగా నిర్మించిన బలమైన పెట్టుబడుల పునాదులపైన మరిన్ని ఉపాధి అవకాశాలను కల్పించాలని కెటిఆర్ విజ్ఞప్తి చేశారు.

## ఆలయ గోడ కూలి 9 మంది చిన్నారుల సజీవ సమాధి

**మధ్యప్రదేశ్:** మధ్యప్రదేశ్‌లోని సాగర్ జిల్లాలో విషాదం చోటుచేసుకుంది. ఆలయ గోడ కూలిన ఘటనలో 9 మంది చిన్నారులు ప్రాణాలు కోల్పోగా పలువురు తీవ్రంగా గాయపడ్డారు. షాపూర్ లోని హర్దౌల్ బాబా ఆలయంలో పూజా కార్యక్రమం జరుగుతుండగా ఈ ఘటన జరిగింది. గాయపడిన చిన్నారులను రక్షించి ఆసుపత్రికి తరలించారు. సమాచారం అందుకున్న వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు స్థానికులతో కలిసి సహాయ కార్యక్రమాలు చేపట్టారు. మృతి చెందిన చిన్నారులు 10 నుంచి 15 ఏళ్ల లోపు వారేనని అధికారులు తెలిపారు. చిన్నారుల మృతి తనను కలచివేసిందని ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ తెలిపారు.

గాయపడినవారు త్వరగా కోలుకోవా లని ఆకాంక్షించారు. బాధిత కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. బాధిత కుటుంబాల కు రూ. 4 లక్షల సాయం ప్రకటించారు. రేవా జిల్లాలో ఇటీవల గోడ కూలిన ఘటనలో నలుగురు చిన్నారులు ప్రాణాలు కోల్పోయారు. స్కూలు నుంచి వస్తున్న 5 నుంచి ఏడేళ్ల వయసున్న చిన్నారులపై గోడ కూలడంతో వారు అక్కడికక్కడే మృతి చెందారు. గోడ కూలిన ఇంటి యజమానిని పోలీసులు అరెస్ట్ చేశారు. అంతలోనే సాగర్ జిల్లాలో ఘటన జరగడం అందరినీ కలచివేసింది.

# ఉత్తరాదిని వణికిస్తున్న భారీ వర్షాలు.. ఉగ్రరూపం దాల్చిన నదులు..!

దేశవ్యాప్తంగా భారీ వర్షాలు, వరదలు కొనసాగుతున్నాయి. ఎడతెరిపి లేని వర్షాలతో ఉత్తరాది వణికిపోతోంది. జమ్ము కశ్మీర్, హిమాచల్ ప్రదేశ్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, రాజస్థాన్, గుజరాత్‌లో కురుస్తున్న భారీ వర్షాలతో నదులు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. మరోవైపు వరదలు ముంచెత్తడంతో జనజీవనం అస్తవ్యస్తమైంది. మధ్యప్రదేశ్‌లో భీకర వర్షాలు కురుస్తున్నాయి. వర్షాల వల్ల గోపాద, నర్మదా నదుల ఉగ్రరూపంగా దాల్చి.. ప్రమాద స్థాయిని మించి ప్రవహిస్తున్నాయి. నర్మదా నది ప్రవాహంలో ఘాట్‌లు, మందిరాలు నీట మునిగాయి. పలు ప్రాంతాల్లో రోడ్లు, వంతెనలు దెబ్బతిన్నాయి. వరద ముప్పుతో లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేసింది ప్రభుత్వం. మరోవైపు భోపాల్‌లో కురిసిన భారీ వర్షానికి పలు ప్రాంతాల్లో రోడ్లపై వరద నీరు ముంచెత్తింది. కాలనీలు అన్నీ జలమయమయ్యాయి. ఇళ్లలోని వరదనీరు చేరడంతో జనం అవస్థలు పడుతున్నారు. రోడ్లపై భారీగా వరద నీరు నిలవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. మహారాష్ట్రలోని పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు పడుతున్నాయి. పుణేలో ముఠా, పావన నదులు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. వరదల వల్ల పుణేలోని లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. అపార్ట్‌మెంట్లలోని వరద నీరు చేరడంతో.. ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దీంతో సహాయక చర్యల్లో పాల్గొనేందుకు ఏక్తా నగర్‌కు సైన్యాన్ని రప్పించారు అధికారులు. వరద ముంపు ప్రాంతాల్లో చిక్కుకున్న వారిని బోట్ల సహాయంతో రక్షించి సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు ఆర్మీ, ఫైర్ సిబ్బంది. ముంబై వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. మెరైన్ డ్రైవ్‌లోని సముద్ర తీరంలో అధిక ఆటుపోట్లతో రాకాసి అలలు ఎగసిపడుతున్నాయి. ముంబైకి ఆరెంజ్ అలర్ట్ ప్రకటించింది ముంబైలోని పలు ప్రాంతాల్లో భారీ వర్షం కురిసే అవకాశం ఉందని, కొన్ని ప్రాంతాలలో అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. అటు ముంబైకి నీటిని అందించే.. వైతర్ణ రిజర్వాయర్ పొంగిపొర్లుతోంది. ప్రాజెక్టు రెండు గేట్లను తెరిచి 706.30 క్యూసెక్కుల నీటిని దిగువకు వదులుతున్నారు. క్లౌడ్ బరస్ట్ కారణంగా జమ్ము కశ్మీర్‌లో భారీ వర్షాలు కురిశాయి. గండేర్‌బాల్ జిల్లాలో భారీగా కొండచరియలు విరిగిపడ్డాయి. చెట్లు నేలకొరిగాయి. పంటపొలాలన్నీ బురదతో నిండిపోయాయి. పలు



వాహనాలు వరదలో చిక్కుకున్నాయి. రంగంలోకి దిగిన ఆర్మీ బలగాలు రెస్క్యూ ఆపరేషన్ చేపట్టాయి. మరవైపు జమ్ముకశ్మీర్‌లో కొండచరియలు విరిగిపడడంతో.. శ్రీనగర్-లేహ్ రహదారిపై రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. దీంతో కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. స్పందించిన అధికారులు శిథిలాలను తొలగించే పనులు చేపట్టారు. హిమాచల్ ప్రదేశ్‌లో క్లౌడ్ బరస్ట్ కారణంగా లాహౌల్, స్పితి జిల్లాలో రెండు వంతెనలు కొట్టుకుపోయాయి. మనాలీ-లడఖ్ రోడ్‌లో ఉన్న కోఫ్తా బ్రిడ్జి వరద ఉధృతికి తెగిపోయింది. ఇందులో ఒక వంతెనను ఇటీవలే నిర్మించారు. బుల్డోజర్లతో బండరాళ్లు తొలగించి రోడ్డును క్లియర్ చేస్తున్నారు ఆర్మీ సిబ్బంది. రెండు రోజుల్లో వంతెనను తిరిగి నిర్మిస్తామని చెబుతున్నారు. క్లౌడ్ బరస్ట్, వర్షాలు, వరదలతో అల్లాడిపోయిన హిమాచల్‌ప్రదేశ్‌లో సహాయక చర్యలు ముమ్మరం అయ్యాయి. ఇప్పటిదాకా ఆరుగురు చనిపోయారు. 50 మందికి పైగా గల్లంతు అయ్యాయి. అయితే షీలాభావి అనే గ్రామంలో చిక్కుకుపోయిన ఒక కుటుంబాన్ని సైన్యం రక్షించింది. చిక్కుకుపోయిన వారిని కాపాడేందుకు తాత్కాలిక వంతెనలు నిర్మించారు. క్లిష్టమైన ప్రాంతాల నుంచి వారిని ఆ తాత్కాలిక వంతెనల నుంచి సురక్షిత ప్రాంతాలకు తరలించారు. హిమాచల్ ప్రదేశ్ సహాయకచర్యల్లో డాగ్ స్క్వాడ్‌ను రంగంలోకి దించింది సైన్యం. సిమ్లాలోని గాన్వి అనే గ్రామంలో రెస్క్యూ ఆపరేషన్‌లో డాగ్ స్క్వాడ్‌ను భాగం చేశారు. బండరాళ్ల కింద ఆనవాళ్లు దొరుకుతాయా అనే కోణంలో అన్వేషణ చేపట్టారు. గల్లంతైన వారి ఆచూకీకోసం అన్వేషణలో భాగంగానే స్నిఫర్ డాగ్స్‌ను రెస్క్యూ ఆపరేషన్‌లో వినియోగిస్తున్నారు. ఉత్తరాఖండ్‌లోని సోన్‌ప్రయాగ్‌లో చిక్కుకున్నారు వెయ్యిమంది యాత్రికులు. సోన్‌ప్రయాగ్ నుంచి కేదార్‌ఘాటికి యాత్రికుల తరలింపు ప్రారంభించారు. క్లౌడ్ బరస్ట్ తర్వాత రోడ్లు పూర్తిగా దెబ్బతినడంతో సోన్‌ప్రయాగ్‌తో ఇతర ప్రాంతాలకు సంబంధాలు తెగిపోయాయి. రెస్క్యూలో భాగంగా సోన్‌ప్రయాగ్‌లో హెలిప్యాడ్ నిర్మించింది ఆర్మీ. ప్రజలను కాపాడేందుకు 6 హెలికాప్టర్లను ఏర్పాటుచేసింది ప్రభుత్వం. రుతుపవనాలు చురుగ్గా కదులుతుండడంతో.. పశ్చిమ మధ్యప్రదేశ్, తూర్పు రాజస్థాన్, గుజరాత్, కొంకణ్, గోవా, మహారాష్ట్రలో అత్యంత భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ తెలిపింది. ఆయా ప్రాంతాలకు రెడ్ అలర్ట్ జారీ చేశారు.

## టూత్‌పేస్ట్‌లో విషం కలిపి హతం.. గురితప్పని 'మొస్సాద్' సీక్రెట్ ఆపరేషన్లు!



ఇజ్రాయెల్-పాలస్తీనా వివాదం ఇప్పట్లో సర్దుమనిగేలా కనిపించడం లేదు. ఇజ్రాయెల్ నిఘా సంస్థ మొస్సాద్ గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. ప్రత్యర్థి ఏ మూల నక్కిన ఇట్టే పసిగడుతుంది. అయితే తాజాగా హత్యకు గురైన హమాస్ అగ్రనేత హనియా ఉదంతంలో మొస్సాద్ పేరు హస్తం ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి. అయితే ఇజ్రాయెల్‌గానీ, మొస్సాద్‌గానీ అధికారికంగా ఎక్కడా ధృవీకరించకపోయినా.. హతమార్చిన తీరు మాత్రం కచ్చితంగా మొస్సాద్‌నే..

ఇజ్రాయెల్-పాలస్తీనా వివాదం ఇప్పట్లో సర్దుమనిగేలా కనిపించడం లేదు. ఇజ్రాయెల్ నిఘా సంస్థ మొస్సాద్ గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. ప్రత్యర్థి ఏ మూల నక్కిన ఇట్టే పసిగడుతుంది. అయితే తాజాగా హత్యకు గురైన హమాస్ అగ్రనేత హనియా ఉదంతంలో మొస్సాద్ పేరు హస్తం ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి. అయితే ఇజ్రాయెల్‌గానీ, మొస్సాద్‌గానీ అధికారికంగా ఎక్కడా ధృవీకరించకపోయినా.. హతమార్చిన తీరు మాత్రం కచ్చితంగా మొస్సాద్‌నే గుర్తుచేస్తోంది. అందుకు మరొక ఉదాహరణ 1978లో పాలస్తీనా కమాండర్ వాడి హద్దాద్ హత్య. ఈ ఘటనలో మొస్సాద్ ఏజెంట్లు విషపూరితమైన టూత్‌పేస్ట్ ద్వారా హద్దాద్‌ను హతమార్చారు. ఇలాంటి ఆపరేషన్లు మొస్సాద్‌కు షరా మామూలే. శత్రువులను వారి సొంతింట్లోనే హతమార్చిన సందర్భాలు మొస్సాద్ చరిత్రలో ఎన్నో ఉన్నాయి. ఇటీవల హనియాను కూడా అతడు బస చేసిన హోటల్‌లో ముందే బాంబు పెట్టి, గుట్టు చప్పుడు కాకుండా హతమార్చించింది. వీటన్నింటినీ చూస్తే గతంలో మొస్సాద్ చేపట్టిన ఆపరేషన్ 'ఏజెంట్ స్యాడ్‌నెస్'ను తలపిస్తోంది.ప్రత్యేక పాలస్తీనా కోసం పోరాడుతున్న సంస్థల్లో 'పాపులర్ ఫ్రంట్ ఫర్ ది లిబరేషన్ ఆఫ్ పాలస్తీనా' ఒకటి. ఈ సంస్థ చీఫ్ వాడీ హద్దాద్ నేతృత్వంలో ఎన్నో దాడులు జరిగాయి. 1976లో ఎయిర్ ఫ్రాన్స్ హైజాక్ అందులో ఒకటి. హైజాకర్లు విమానాన్ని టెల్ అవీవ్ నుంచి పారిస్‌కు తీసుకెళ్లారు. అనంతరం దాన్ని లిబియా, ఉగాండాకు మళ్లించారు. ఇజ్రాయెల్ ప్రధాన మంత్రి బెంజమిన్ నెతన్యాహు సోదరుడు లెఫ్టినెంట్ కల్నల్ యోనాటన్ నెతన్యాహు నేతృత్వంలోని రెస్క్యూ మిషన్ 'ఆపరేషన్ థండర్‌బోల్ట్'తో తిప్పికొట్టింది. ఈ మిషన్ విజయం సాధించింది. కానీ లెఫ్టినెంట్ కల్నల్ నెతన్యాహు ఈ ఆపరేషన్‌లో ప్రాణాలు కోల్పోయారు. అప్పటి నుంచి ఇజ్రాయెల్ గూఢచార సంస్థ మొస్సాద్.. ఎంటెబ్బే హైజాకింగ్‌కు ప్రతీకారం తీర్చుకోవాలని భావించింది. ముఖ్యంగా హైజాకింగ్‌కు ప్రధాన సూత్రధారి అయిన వాడి హద్దాద్ వారి ప్రధాన లక్ష్యం. హద్దాద్‌ను హతమార్చడానికి అతని ఇంటినే ఎంచుకుంది. ఈ మిషన్‌కి మొస్సాద్ 'ఏజెంట్ సాడ్‌నెస్' అనే పేరు పెట్టింది.1978 జనవరి 10న ఏజెంట్ స్యాడ్‌నెస్.. హద్దాద్ రోజూ ఇంట్లో వాడే టూత్‌పేస్ట్ స్థానంలో ప్రత్యేకంగా తయారు చేసిన విషపు పేస్ట్‌ను ఉంచింది. దాన్ని ఇజ్రాయెల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ బయోలాజికల్ రీసెర్చ్‌లో తయారు చేశారు. ఈ పేస్ట్‌తో బ్రష్ చేసినప్పుడు అది శ్లేష్మ పొరల్లోకి చొచ్చుకుపోయి, క్రమంగా ప్రాణాంతకంగా మారుతుంది. ఈ పేస్ట్ వాడిన హద్దాద్ కొన్ని రోజుల్లోనే తీవ్ర అనారోగ్యానికి గురయ్యాడు. పొత్తి కడుపులో తీవ్ర నొప్పి, ఆకలి నశించటం, వేగంగా బరువు తగ్గడం వంటి లక్షణాలు కనిపించాయి. ఇరాక్ టాప్ వైద్యులెవ్వరూ అతని రోగాన్ని నయం చేయలేకపోయారు. శక్తిమంతమైన యాంటీబయోటిక్స్ సైతం పనిచేయలేదు. క్రమంగా జుట్టు ఊడిపోతుండటంతో.. అది విష ప్రయోగంగా వైద్యులకు అనుమానం వచ్చింది.పాలస్తీనా లిబరేషన్ ఆర్గనైజేషన్ నేత యాసర్ అరాఫత్.. ఈస్ట్ జర్మన్ సీక్రెట్ సర్వీస్ స్టాసీ సహాయంతో హద్దాద్‌ను విమానంలో ఈస్ట్ బెర్లిన్‌కు తరలించారు. 'అహ్మద్ డౌక్లీ'గా పేరు మార్చి రహస్యంగా ఓ ఆసుపత్రిలో చేర్చి చికిత్స అందించారు. అయితే అక్కడి వైద్యులు ఎన్ని వైద్య పరీక్షలు చేసినా, అతని అనారోగ్యానికి కారణాన్ని మాత్రం కనుగొనలేకపోయారు. మెదడులో తీవ్ర రక్తస్రావం, రక్త కణాలు పడిపోవటంతో హద్దాద్ ఆరోగ్య పరిస్థితి క్షీణించింది. దీంతో వైద్యులు అతడికి మత్తుమందు ఇచ్చి పది రోజులపాటు ఆస్పత్రిలో ఉంచారు. అయినా అతన్ని కాపాడలేకపోయారు. 1978 మార్చి 29న మరణించాడు.ప్రొఫెసర్ ఒట్టో ప్రోకోప్ నిర్వహించని శవపరీక్షలో మెదడులో రక్తస్రావం, పాన్మిలోపతి వల్ల నిమోనియా వచ్చి మరణించినట్లు నిర్ధారించారు. ఆయన ఒంట్లోకి విషం ఎలా వెళ్లిందనేది మాత్రం నేటికీ మిస్టరీగా మిగిలిపోయింది. హదాద్ హత్యకు అసలు కారణం బయటికి రావడానికి 3 దశాబ్దాలు పట్టింది. ఆరోన్ జె క్లెయిన్ అనే జర్నలిస్టు రాసిన స్ట్రైకింగ్ బ్యాక్ అనే పుస్తకంలో చాక్లెట్‌లో విషం కలిపి హద్దాద్‌ను హతమర్చినట్లు పేర్కొన్నారు. రోనెన్ బెర్గ్‌మాన్ అనే ఇన్వెస్టిగేటివ్ జర్నలిస్ట్ రాసిన 'రైజ్ అండ్ కిల్ ఫస్ట్' పుస్తకంలో టూత్‌పేస్ట్‌లో విషయం కలవడం ద్వారా మృతి చెందినట్లు బహిర్గతం చేశారు. ఈ పుస్తకంలో ఆయన మొస్సాద్ నిర్వహించిన అనేక సీక్రెట్ ఆపరేషన్లను గురించి రాశారు. తాజాగా ఇరాన్‌లోని టెహ్రాన్‌లో హమాస్ చీఫ్ ఇస్మాయిల్ హనియేను కూడా ఇలాగే పక్కాప్లాన్‌తో మొస్సాద్ హత మార్చింది.

## టూత్‌పేస్ట్‌లో విషం కలిపి హతం.. గురితప్పని 'మొస్సాద్' సీక్రెట్ ఆపరేషన్లు!

ఇజ్రాయెల్-పాలస్తీనా వివాదం ఇప్పట్లో సర్దుమనిగేలా కనిపించడం లేదు. ఇజ్రాయెల్ నిఘా సంస్థ మొస్సాద్ గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. ప్రత్యర్థి ఏ మూల నక్కిన ఇట్టే పసిగడుతుంది. అయితే తాజాగా హత్యకు గురైన హమాస్ అగ్రనేత హనియా ఉదంతంలో మొస్సాద్ పేరు హస్తం ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి. అయితే ఇజ్రాయెల్‌గానీ, మొస్సాద్‌గానీ అధికారికంగా ఎక్కడా ధృవీకరించకపోయినా.. హతమార్చిన తీరు మాత్రం కచ్చితంగా మొస్సాద్‌నే..

ఇజ్రాయెల్-పాలస్తీనా వివాదం ఇప్పట్లో సర్దుమనిగేలా కనిపించడం లేదు. ఇజ్రాయెల్ నిఘా సంస్థ మొస్సాద్ గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. ప్రత్యర్థి ఏ మూల నక్కిన ఇట్టే పసిగడుతుంది. అయితే తాజాగా హత్యకు గురైన హమాస్ అగ్రనేత హనియా ఉదంతంలో మొస్సాద్ పేరు హస్తం ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి. అయితే ఇజ్రాయెల్‌గానీ, మొస్సాద్‌గానీ అధికారికంగా ఎక్కడా ధృవీకరించకపోయినా.. హతమార్చిన తీరు మాత్రం కచ్చితంగా మొస్సాద్‌నే గుర్తుచేస్తోంది. అందుకు మరొక ఉదాహరణ 1978లో పాలస్తీనా కమాండర్ వాడి హద్దాద్ హత్య. ఈ ఘటనలో మొస్సాద్ ఏజెంట్లు విషపూరితమైన టూత్‌పేస్ట్ ద్వారా హద్దాద్‌ను హతమార్చారు. ఇలాంటి ఆపరేషన్లు మొస్సాద్‌కు షరా మామూలే. శత్రువులను వారి సొంతింట్లోనే హతమార్చిన సందర్భాలు మొస్సాద్ చరిత్రలో ఎన్నో ఉన్నాయి. ఇటీవల హనియాను కూడా అతడు బస చేసిన హోటల్‌లో ముందే బాంబు పెట్టి, గుట్టు చప్పుడు కాకుండా హతమార్చించింది. వీటన్నింటినీ చూస్తే గతంలో మొస్సాద్ చేపట్టిన ఆపరేషన్ 'ఏజెంట్ స్యాడ్‌నెస్'ను తలపిస్తోంది.ప్రత్యేక పాలస్తీనా కోసం పోరాడుతున్న సంస్థల్లో 'పాపులర్ ఫ్రంట్ ఫర్ ది లిబరేషన్ ఆఫ్ పాలస్తీనా' ఒకటి. ఈ సంస్థ చీఫ్ వాడీ హద్దాద్ నేతృత్వంలో ఎన్నో దాడులు జరిగాయి. 1976లో ఎయిర్ ఫ్రాన్స్ హైజాక్ అందులో ఒకటి. హైజాకర్లు విమానాన్ని టెల్ అవీవ్ నుంచి పారిస్‌కు తీసుకెళ్లారు. అనంతరం దాన్ని లిబియా, ఉగాండాకు మళ్లించారు. ఇజ్రాయెల్ ప్రధాన మంత్రి బెంజమిన్ నెతన్యాహు సోదరుడు లెఫ్టినెంట్ కల్నల్ యోనాటన్ నెతన్యాహు నేతృత్వంలోని రెస్క్యూ మిషన్ 'ఆపరేషన్ థండర్‌బోల్ట్'తో తిప్పికొట్టింది. ఈ మిషన్ విజయం సాధించింది. కానీ లెఫ్టినెంట్ కల్నల్ నెతన్యాహు ఈ ఆపరేషన్‌లో ప్రాణాలు కోల్పోయారు. అప్పటి నుంచి ఇజ్రాయెల్ గూఢచార సంస్థ మొస్సాద్.. ఎంటెబ్బే హైజాకింగ్‌కు ప్రతీకారం తీర్చుకోవాలని భావించింది. ముఖ్యంగా హైజాకింగ్‌కు ప్రధాన సూత్రధారి అయిన వాడి హద్దాద్ వారి ప్రధాన లక్ష్యం. హద్దాద్‌ను హతమార్చడానికి అతని ఇంటినే ఎంచుకుంది. ఈ మిషన్‌కి మొస్సాద్ 'ఏజెంట్ సాడ్‌నెస్' అనే పేరు పెట్టింది.1978 జనవరి 10న ఏజెంట్ స్యాడ్‌నెస్.. హద్దాద్ రోజూ ఇంట్లో వాడే టూత్‌పేస్ట్ స్థానంలో ప్రత్యేకంగా తయారు చేసిన విషపు పేస్ట్‌ను ఉంచింది. దాన్ని ఇజ్రాయెల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ బయోలాజికల్ రీసెర్చ్‌లో తయారు చేశారు. ఈ పేస్ట్‌తో బ్రష్ చేసినప్పుడు అది శ్లేష్మ పొరల్లోకి చొచ్చుకుపోయి, క్రమంగా ప్రాణాంతకంగా మారుతుంది. ఈ పేస్ట్ వాడిన హద్దాద్ కొన్ని రోజుల్లోనే తీవ్ర అనారోగ్యానికి గురయ్యాడు. పొత్తి కడుపులో తీవ్ర నొప్పి, ఆకలి నశించటం, వేగంగా బరువు తగ్గడం వంటి లక్షణాలు కనిపించాయి. ఇరాక్ టాప్ వైద్యులెవ్వరూ అతని రోగాన్ని నయం చేయలేకపోయారు. శక్తిమంతమైన యాంటీబయోటిక్స్ సైతం పనిచేయలేదు. క్రమంగా జుట్టు ఊడిపోతుండటంతో.. అది విష ప్రయోగంగా వైద్యులకు అనుమానం వచ్చింది.

# ఆకాశంలో వేల కిలోమీటర్ల పొడవైన నీటి ఆవిరి నదులు, కంటికి కనిపించవు కానీ కురిస్తే విధ్వంసమే


ఢిల్లీ: దేశంలోని అనేక ప్రాంతాలను ఇటీవల భారీ వర్షాలు, వరదలు ముంచెత్తాయి.ప్రకృతి విపత్తుల కారణంగా వందలమంది ప్రాణాలు కోల్పోగా, వేలాదిమంది నిరాశ్రయులయ్యారు.మన దేశంలో, దక్షిణ ఆసియా ప్రాంతంలో వరదలు అసాధారణమేమీ కాదు. కానీ, వాతావరణ మార్పుల కారణంగా రుతుపవన వర్షపాతంలోనూ మార్పులొస్తుండడం తీవ్ర పరిణామాలను దారితీస్తోంది.అతి తక్కువ వ్యవధిలోనే భారీ వర్షాలు కురవడం, సుదీర్ఘ కాలం వర్షాలు లేకపోవడం వంటి అసాధారణ పరిస్థితులు ఏర్పడుతున్నాయి. గ్లోబల్ వార్మింగ్ కారణంగా వాతావరణంలో తేమ గణనీయంగా పెరిగి 'అట్మాస్ఫియరిక్ రివర్స్' అనే భారీ నీటి ఆవిరి పాయలు ఏర్పడుతున్నాయని శాస్త్రవేత్తలు చెప్తున్నారు. వీటినే ఆకాశ నదులు (ఫ్లయింగ్ రివర్స్) అంటున్నారు.మహా సముద్రాల్లోని నీరు వేడెక్కినప్పుడు భారీ మొత్తంలో నీరు ఆవిరిగా మారి, ఆకాశంలో కంటికి కనిపించని నీటి ఆవిరి పాయలుగా ఏర్పడతాయి. వాతావరణంలోని దిగువ భాగంలో ఈ నీటి ఆవిరి భారీ పట్టీగా ఏర్పడి.. వేడి ప్రాంతం నుంచి చల్లని వాతావరణం వైపు కదులుతూ అక్కడ ఒక్కసారిగా వర్షంగా లేదా మంచుగా కురవడంతో, అది భారీ వరదలకు, మంచుచరియలు విరిగిపడి విధ్వంసానికి కారణమవుతుంది.ఇది ప్రపంచంలోనే అతిపెద్ద నది అయిన అమెజాన్ సాధారణ ప్రవాహానికి దాదాపు రెండింతలు ఎక్కువ. భూమి వేగంగా వేడెక్కుతుండడంతో ఈ ఫ్లయింగ్ రివర్స్ భారీ పరిమాణంలో (పొడవుగా, వెడల్పుగా), మరింత తీవ్రంగా మారుతున్నాయని, అవి ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మందిని ప్రమాదంలోకి నెడుతున్నాయని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. భారత్‌లో హిందూ మహాసముద్రం వేడెక్కడం ఫ్లయింగ్ రివర్స్ ఏర్పడి జూన్ – సెప్టెంబర్ మధ్య వచ్చే రుతుపవనాల ప్రభావాన్ని పెంచుతున్నాయని వాతావరణ నిపుణులు అంటున్నారు.2023లో నేచర్ జర్నల్‌లో ప్రచురించిన ఒక అధ్యయనం ప్రకారం, 1951– 2020 సంవత్సరాల మధ్య భారతదేశంలో వర్షాకాలంలో మొత్తం 574 ఆకాశ నదులు ఏర్పడ్డాయి."గత రెండు దశాబ్దాల్లో ఏర్పడిన అత్యంత భారీ ఫ్లయింగ్ రివర్స్ భారతదేశంలో 80 శాతం వరదలకు కారణమయ్యాయి" అని ఈ అధ్యయనం పేర్కొంది.

1985– 2020 మధ్య రుతుపవనాల సమయంలో భారత్‌లో వచ్చిన 10 అత్యంత భారీ వరదలకు ఇలాంటి 7 ఫ్లయింగ్ రివర్స్‌కి సంబంధం ఉన్నట్లు ఈ అధ్యయనకర్తలలో ఒకరైన ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటీ), కాలిఫోర్నియా యూనివర్సిటీకి చెందిన శాస్త్రవేత్తల బృందం గుర్తించింది.ఇటీవలి దశాబ్దాల్లో హిందూ మహాసముద్రం నుంచి నీరు ఆవిరిగా మారడం గణనీయంగా పెరిగిందని, వాతావరణం వేడెక్కడం వల్ల ఫ్లయింగ్ రివర్స్ ఏర్పడి, వాటి వల్ల వచ్చే వరదలు పెరిగాయని అధ్యయనం తెలిపింది."రుతుపవనాల సమయంలో భారత ఉపఖండం వైపు పయనించే తేమలో హెచ్చుతగ్గులు పెరుగుతున్నాయి" అని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ట్రాపికల్ మెటరాలజీకి చెందిన వాతావరణ శాస్త్రవేత్త డాక్టర్ రాక్సీ మాథ్యూ కొల్ బీబీసీతో చెప్పారు."దీని ఫలితంగా, వెచ్చని సముద్రాల్లోని నీటి ఆవిరి అంతా కొన్నిగంటలు, కొన్ని రోజుల వ్యవధిలో ఫ్లయింగ్ రివర్స్‌గా మారి అతితక్కువ సమయంలో కుండపోతగా కురుస్తోంది. ఇది దేశవ్యాప్తంగా ఆకస్మిక వరదలకు, కొండచరియలు విరిగిపడడానికి కారణమవుతోంది" అన్నారాయన. ఒక ఫ్లయింగ్ రివర్ పరిమాణం సగటున 2,000 కిలోమీటర్ల పొడవు, 500 కిలోమీటర్ల వెడల్పు, 3 కిలోమీటర్ల లోతు ఉంటుంది.అయితే, అవి ఇప్పుడు మరింత భారీగా



మారుతున్నాయి. కొన్ని ఫ్లయింగ్ రివర్స్ 5,000 కిలోమీటర్ల కంటే ఎక్కువ పొడవు ఉంటున్నాయి.అంతేకాకుండా, అవి మనుషుల కంటికి కనిపించవు."వాటిని ఇన్‌ఫ్రారెడ్, మైక్రోవేవ్ ఫ్రీక్వెన్సీలతో చూడొచ్చు" అని నాసా జెట్ ప్రొపల్షన్ లేబొరేటరీలో వాతావరణ పరిశోధకుడు బ్రియాన్ కాన్ చెప్పారు."అందుకే ప్రపంచవ్యాప్తంగా నీటిఆవిరిని, ఫ్లయింగ్ రివర్స్‌ను అంచనా వేసేందుకు శాటిలైట్ ద్వారా పరిశీలించడం చాలా ఉపయోగకరం" అని కాన్ అన్నారు.అలాగే, రుతుపవనాలు, తుపానులు, మధ్యప్రాచ్యంలో ఏర్పడి పశ్చిమం వైపు కదిలే తుపానులు వంటి వాతావరణ పరిస్థితులు కూడా వరదలకు కారణమవుతాయి.1960ల నుంచి పరిశీలిస్తే, వాతావరణంలో నీటిఆవిరి 20 శాతం వరకూ పెరిగిందని అధ్యయనాలు చెబుతున్నాయి.దక్షిణ ఆసియా ప్రాంతంలో 56 శాతం విపరీత వాతావరణ పరిస్థితులకు (భారీ వర్షపాతం, హిమపాతం) ఫ్లయింగ్ రివర్స్‌కు సంబంధం ఉందని శాస్త్రవేత్తలు అంటున్నారు. అయితే, ఈ విషయంలో అధ్యయనాలు పరిమితంగానే జరిగాయి.ఫ్లయింగ్ రివర్స్‌కీ, రుతుపవనాల వల్ల కురిసే భారీ వర్షాలకూ మధ్య సంబంధం గురించి ఆగ్నేయాసియా ప్రాంతంలో అధ్యయనాలు జరిగాయి.అమెరికన్ జియోఫిజికల్ యూనియన్ ప్రచురించిన అధ్యయనం ప్రకారం.. తూర్పు చైనా, కొరియా, పశ్చిమ జపాన్‌లలో రుతుపవనాల ప్రారంభ కాలంలో (మార్చి – ఏప్రిల్) 80 శాతం వరకూ భారీ వర్షపాతానికి ఫ్లయింగ్ రివర్స్‌తో సంబంధం ఉందని గుర్తించారు."తూర్పు ఆసియాలో 1940 నుంచి ఫ్లయింగ్ రివర్స్ ఏర్పడడం భారీగా పెరిగింది" అని జర్మనీలోని పాట్స్‌డామ్ ఇనిస్టిట్యూట్ ఫర్ క్లైమేట్ ఇంపాక్ట్ రీసెర్చ్‌కి చెందిన పరిశోధకులు సారా ఎం వాలెజో – బెర్నాల్ చెప్పారు."ఆ తర్వాతి కాలంలో అవి మడగాస్కర్, ఆస్ట్రేలియా, జపాన్‌లలో మరింత తీవ్రతరమైనట్లు గుర్తించాం" అన్నారు.కొందరు వాతావరణ శాస్త్రవేత్తలు కూడా ఇటీవల సంభవించిన కొన్ని భారీ వరదలకు ఆకాశ నదులే కారణమని భావిస్తున్నారు.2023 ఏప్రిల్‌లో ఉరుములు, వడగళ్లతో కూడిన అసాధారణ వర్షపాతం, వరదలతో ఇరాక్, ఇరాన్, కువైట్, జోర్డాన్ తీవ్రంగా దెబ్బతిన్నాయి.ఆ తర్వాత రెండు నెలలకు, చిలీలో కేవలం మూడు రోజుల వ్యవధిలో 50 సెంటీమీటర్ల వర్షం కురిసి ఆ దేశం తీవ్రంగా నష్టపోయింది.అక్కడ కురిసిన వర్షానికి ఆండీస్ పర్వతంలోని కొన్ని ప్రాంతాల్లో మంచుకరిగి రోడ్లు, వంతెనలు, నీటి సరఫరా వ్యవస్థలు దెబ్బతిన్నాయి. ఏడాది కిందట ఆస్ట్రేలియాలోని కొన్ని ప్రాంతాలలో కుంభవృష్టి కురిసింది. దాన్ని వాతావరణ నిపుణులు 'రెయిన్ బాంబ్'గా అభివర్ణించారు.ఈ రెయిన్ బాంబ్ కారణంగా 20 మందికి పైగా మరణించగా, వేలాది మంది నిరాశ్రయులయ్యారు. తుపానుల మాదిరిగానే ఫ్లయింగ్ రివర్స్‌నూ వాటి పరిమాణం, తీవ్రత, వాటి వల్ల సంభవించే వరదలు, కొండచరియలు విరిగిపడే ప్రమాదకర పరిస్థితుల ఆధారంగా ఐదు రకాలుగా వర్గీకరించారు.వీటిలో అన్ని ఫ్లయింగ్ రివర్స్ హానికరం కాదు, ప్రత్యేకించి తీవ్రత తక్కువగా ఉన్నవి.ఈ ఫ్లయింగ్ రివర్స్ సుదీర్ఘకాలంగా కరవు ఎదుర్కొంటున్న ప్రాంతాల్లో కురిస్తే ప్రయోజనకరంగా ఉంటుంది.అయితే, మధ్యప్రాచ్యం నుంచి పశ్చిమం వైపు కదిలే తుపానులు, హిందూ మహాసముద్రంలో ఏర్పడే తుపానుల కారణంగా సంభవించే వరదలు, కొండచరియల వంటి ప్రమాదాలపై జరిగిన అధ్యయనాలతో పోల్చితే ఫ్లయింగ్ రివర్స్‌పై దక్షిణాసియాలో జరిగిన అధ్యయనాలు తక్కువే.

# మధ్యప్రాచ్యంలో ఏం జరుగుతోంది?



మధ్య ప్రాచ్యంలో పరిస్థితులు మరింత ప్రమాదకరంగా మారుతుండటంతో ఎంత వీలైతే అంత త్వరగా లెబనాన్‌ను విడిచిపెట్టి వెళ్లాలని బేరూత్‌లోని అమెరికా రాయబార కార్యాలయం తమ పౌరులకు సూచించింది.భారత్ కూడా తన పౌరులకు అలాగే సూచనలు చేసింది. లెబనాన్, ఇజ్రాయెల్ మధ్య ఉద్రిక్తతలు తీవ్రమవుతున్నందున లెబనాన్‌ను విడిచివెళ్లాలని బేరూత్‌లోని భారత రాయబార కార్యాలయం ఆగస్టు 1న సూచించింది. ఒకవేళ అక్కడి నుంచి బయటికి రాలేకపోతే, అత్యంత అప్రమత్తంగా ఉండాలని చెప్పింది. తదుపరి సూచనలు వచ్చే వరకూ ఎవరూ లెబనాన్‌కు వెళ్లొద్దని తెలిపింది. అలాగే, ఇజ్రాయెల్‌లో ఉంటున్న భారతీయులు కూడా అత్యంత అప్రమత్తంగా ఉండాలని టెల్ అవీవ్‌లోని భారత ఎంబసీ సూచించింది.ప్రాంతీయ పరిస్థితులు వేగంగా క్షీణిస్తున్నాయని బ్రిటన్ విదేశాంగ కార్యదర్శి డేవిడ్ లామీ కూడా తమ పౌరులను హెచ్చరించారు. హనియె మరణం తర్వాత తీవ్రమైన ఉద్రిక్తతలు..టెహ్రాన్‌లో హమాస్ అగ్రనేత ఇస్మాయిల్ హనియె మరణానికి ఇజ్రాయెలే కారణమని ఇరాన్ ఆరోపిస్తోంది.ఇరాన్ రాజధాని టెహ్రాన్‌లో ఆయన ఉన్న ఇంటిపై ఇజ్రాయెల్ జరిపిన దాడిలో హనియె చనిపోయారని బుధవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో హమాస్ తెలిపింది.బేరూత్‌లో ఉన్న హిజ్బుల్లా కమాండర్ ఫువాద్ షుక్ర్ తమ వైమానిక దాడిలో చనిపోయారని ఇజ్రాయెల్ ప్రకటించిన తర్వాత, కొన్ని గంటల వ్యవధిలోనే హమాస్ అగ్రనేత హనియె టెహ్రాన్‌లో చనిపోయారన్న వార్త వచ్చింది.

హనియె మరణం తర్వాత ఇజ్రాయెల్‌పై తమ ప్రతీకార చర్యలు చాలా తీవ్రంగా ఉంటాయని ఇరాన్ హెచ్చరించింది.ప్రతీకార దాడుల్లో ఇరాన్ మద్దతు ఉన్న, లెబనాన్‌కు చెందిన హిజ్బుల్లా కీలక పాత్ర వహించనుందనే ఆందోళనలు నెలకొన్నాయి. ఇజ్రాయెల్ నుంచి కూడా ప్రతిస్పందన తీవ్రంగా ఉంటుందనే భయాలు ఉన్నాయి.స్థానిక కాలమానం ప్రకారం, ఆదివారం అర్ధరాత్రి 00.25 గంటలప్పుడు ఉత్తర ఇజ్రాయెల్‌లోని బెయిట్ హిల్లెల్ పట్టణంపైకి డజన్ల కొద్ది రాకెట్లను హిజ్బుల్లా ప్రయోగించింది.ఈ రాకెట్లను ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్ (ఐరన్ డోమ్) అడ్డుకున్నట్టు సోషల్ మీడియాలో పోస్టు చేసిన ఫుటేజీలో కనిపించింది. ఈ దాడుల్లో ప్రాణనష్టం జరిగినట్లు రిపోర్టు కాలేదు.అక్కడున్న తమ పౌరులు తక్షణమే లెబనాన్‌ను విడిచి వెళ్లాలని చెబుతూనే, ఆ దేశానికి వెళ్లొద్దని జోర్డాన్ విదేశాంగ మంత్రి కూడా అడ్వైజరీ జారీ చేశారు.లెబనాన్‌కు వెళ్లొద్దని సూచనలు జారీ చేయడంతో పాటు, ఇజ్రాయెల్‌కు కూడా ప్రయాణించడాన్ని మానుకోవాలని కెనడా తన పౌరులను హెచ్చరించింది.ఎలాంటి హెచ్చరికలు లేకుండా ఈ ప్రాంతంలో పరిస్థితులు మరింత ప్రమాదకరంగా మారవచ్చని చెప్పింది.లెబనాన్‌లో ఉండాలనుకుంటున్న వారు ప్రత్యామ్నాయ ప్రణాళికలను సిద్ధం చేసుకోవాలని శనివారం అమెరికా రాయబార కార్యాలయం పేర్కొంది. ఇప్పటికే చాలా విమానయాన సంస్థలు లెబనాన్‌కు పలు విమానాలను రద్దు చేశాయి, నిలిపివేశాయి. కానీ, లెబనాన్ నుంచి వచ్చే కమర్షియల్ ట్రాన్స్‌పోర్టేషన్ ఆప్షన్స్ మాత్రం అందుబాటులో ఉన్నాయి.ఇరాన్, దాని మిత్ర దేశాల దాడుల నేపథ్యంలో, ఇజ్రాయెల్‌కు రక్షణగా, దానికి సాయం చేసేందుకు ఆ ప్రాంతంలో అదనపు యుద్ధ నౌకలను, ఫైటర్ జెట్లను మోహరిస్తున్నట్లు అమెరికా రక్షణ శాఖ చెప్పింది.ఒకవేళ ప్రజలను అక్కడి నుంచి తరలించాల్సి వస్తే సాయపడేందుకు అదనపు సైన్య బలగాలను, కాన్సులర్ స్టాఫ్‌ను, సరిహద్దు దళాల అధికారులను పంపిస్తున్నట్టు బ్రిటన్ కూడా తెలిపింది. అయితే, కమర్షియల్ విమానాలు నడుస్తున్నప్పుడు, తక్షణమే లెబనాన్‌ను విడిచిపెట్టి వెళ్లాలని తన పౌరులకు సూచించింది. బ్రిటన్‌కు చెందిన రెండు సైనిక నౌకలు ఇప్పటికే ఆ ప్రాంతానికి వెళ్లాయి. రాయల్ ఎయిర్ ఫోర్స్ ట్రాన్స్‌పోర్ట్ హెలికాప్టర్లను అందుబాటులో ఉంచింది.ఈ ఘర్షణలు ఈ ప్రాంతమంతా విస్తరించడం ఎవరికీ మంచిది కాదని బ్రిటన్ విదేశాంగ కార్యదర్శి డేవిడ్ లామీ అన్నారు. నగరంలోని షేక్ రాద్వాన్ పక్కన ఉన్న హమామా స్కూల్‌ను మిలటెంట్ల కోసం కమాండ్ సెంటర్‌గా వాడుతున్నారని ఇజ్రాయెల్ సైన్యం ఆరోపించింది.

అయితే, ఇజ్రాయెల్ ఆరోపణలను హమాస్ ఖండించింది. సామాన్య పౌరులు ఉండే ప్రాంతాల నుంచి తాము కార్యకలాపాలు నిర్వహించడంలేదని తెలిపింది.దేశ సమాచార వ్యవస్థపై ఒకవేళ దాడి జరుగుతుందేమోనన్న అనుమానంతో ఇప్పటికే ఇజ్రాయెల్ మంత్రుల ఇళ్లకు శాటిలైట్ ఫోన్లను అధికారులు పంపించారు.ఏప్రిల్ నెలలో ఇజ్రాయెల్‌పై ఇరాన్ వైమానిక దాడి చేసింది. ఈ సమయంలో 170 డ్రోన్లను, 30 క్రూయిజ్ క్షిపణులను, కనీసం 110 బాలిస్టిక్ క్షిపణులను ఉపయోగించింది.సిరియాలోని డమాస్కస్‌లో ఇరానియన్ కాన్సులేట్‌పై బాంబు దాడి జరిగింది. అది ఇజ్రాయెల్ పనేనని ఆరోపించిన ఇరాన్, అప్పుడు ఇజ్రాయెల్ మీద ప్రతీకార దాడి చేసింది.

ఇప్పుడు కూడా ఇరాన్ ప్రతీకారం ఈ విధంగానే ఉంటుందని చాలా మంది భయపడుతున్నారు. "ఇజ్రాయెల్‌ను శిక్షించే హక్కు ఉంది" అని ఇరాన్ అంటోంది.ప్రపంచం అసాధారణమైన పరిస్థితులను చూడబోతుందంటూ ఇరాన్ ప్రభుత్వ టీవీలో ఒక అనౌన్సర్ అన్నారు."మున్ముందు మరింత సవాళ్లు ఎదురవుతాయి. అన్నివైపుల నుంచీ ముప్పు ఉన్నట్టు తెలుస్తోంది.

ఏ పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నాం" అని ఇజ్రాయెల్ ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహు తన పౌరులతో అన్నారు.కొన్ని రోజుల కిందట గోలన్ హైట్స్‌పై జరిగిన దాడితో పరిస్థితులన్నీ మారిపోయాయి.

ఇజ్రాయెల్ ఆక్రమిత గోలన్ హైట్స్‌లోని సాకర్ మైదానంలో జరిగిన రాకెట్ దాడిలో 12 మంది పిల్లలు, యువకులు మరణించడంతో ఇజ్రాయెల్, హిజ్బుల్లా మధ్య ఉద్రిక్తతలు తీవ్రమయ్యాయి.

ఈ దాడికి కారణం హిజ్బుల్లా అని ఇజ్రాయెల్ ఆరోపించింది. తీవ్ర ప్రతీకార చర్యలు ఉంటాయని హెచ్చరించింది.

అయితే, ఈ దాడిలో తమ ప్రమేయం లేదని హిజ్బుల్లా చెబుతోంది.


ఈ దాడి జరిగిన రోజుల వ్యవధిలోనే, బేరూత్‌లో ఇజ్రాయెల్ జరిపిన లక్షిత దాడిలో హిజ్బుల్లా కమాండర్ ఫువాద్ షుక్ర్ మరణించారు. ఈ దాడిలో ఇద్దరు చిన్నారులతో సహా మరో నలుగురు చనిపోయారు.ఆ తర్వాత గంటల వ్యవధిలోనే హమాస్ అగ్రనేత హనియె ఇరాన్‌లోని టెహ్రాన్‌లో చనిపోయారు.ఇరాన్ కొత్త అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్ ప్రమాణస్వీకార కార్యక్రమంలో పాల్గొనేందుకు హనియె టెహ్రాన్‌కు వెళ్లి, తన గెస్ట్‌హౌజ్‌లో ఉన్నప్పుడు ఆయనపై దాడి జరిగిందని ఇరాన్ తెలిపింది.హనియె అంత్యక్రియల కార్యక్రమం గురువారం టెహ్రాన్‌లో జరిగింది. ఇరాన్ సుప్రీం నేత అయతొల్లా అలీ ఖమేనీ ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఈ హత్యలకు ఇజ్రాయెల్ కఠిన శిక్ష ఎదుర్కోవాల్సి ఉంటుందని ఆయన అన్నారు.

# డార్లింగ్ నభా.. పువ్వు లాంటి డ్రెస్సులో ఇలా..



తెలుగు చిత్ర పరిశ్రమలో తనకంటూ ఒక ప్రత్యేకమైన గుర్తింపును సాధించుకున్న నభా నటేష్, 'ఇస్మార్ట్ శంకర్' సినిమా ద్వారా ప్రేక్షకులకు బాగా దగ్గరైంది. రామ్ పోతినేని, పూరీ జగన్నాథ్ కాంబినేషన్‌లో వచ్చిన ఈ సినిమా ఆమెకు లైమ్‌లైట్ తీసుకొచ్చింది. 'డిస్కో రాజా', 'సోలో బ్రతుకే సో బెటర్', 'అల్లుడు అదుర్స్' వంటి సినిమాల్లోనూ తన ప్రతిభను నిరూపించుకుంది. ఆమె కెరీర్‌లో బ్రేక్ తీసుకుంది. సీరియస్ గాయాల వల్ల రెండు సంవత్సరాల పాటు సినిమాలకు దూరంగా ఉండాల్సి వచ్చింది. ఆపరేషన్ కూడా చేయించుకున్న నభా, ఇప్పుడు గాయాల నుంచి పూర్తిగా కోలుకుని మళ్లీ తెరపైకి రావడానికి సిద్ధమవుతోంది. ప్రస్తుతం నభా నటేష్ రెండు సినిమాల్లో నటిస్తోంది. ఈమధ్య 'డార్లింగ్' అనే సినిమాలో ప్రియదర్శి సరసన నటించింది. ఈ సినిమాలో స్ప్లిట్ పర్సనాలిటీ డిజార్డర్ సమస్యతో బాధపడుతున్న యువతిగా నభా కనిపించింది. ఈ పాత్ర కోసం ప్రత్యేకంగా వర్క్‌షాప్‌లకు హాజరై ట్రైనింగ్ తీసుకుంది. ఆ సినిమాలో అమ్మడి నటనకు మంచి గుర్తింపు కూడా దక్కింది. సినిమా ఫలితం ఎలా ఉన్నా కూడా ఆమె చేసిన పాత్రకు ఆడియెన్స్ నుంచి మంచి రెస్పాన్స్ వచ్చింది. తాజాగా మీడియాతో ఇంటరాక్ట్ అయిన నభా, తన గ్లామరస్ లుక్స్‌తో అందరినీ ఆకట్టుకుంది. పువ్వు ఆకారంలో ఉన్న పొట్టి డ్రెస్‌లో సింపుల్ మేకప్‌తో వచ్చిన నభా, ఫ్యాన్స్‌ని కట్టిపడేసింది. ఈ పిక్స్ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. నభా నటేష్ ఎవరూ రీచుకోలేని అందంగా ఉన్నారని నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. నభా నటేష్ నిఖిల్ సరసన 'స్వయంభూ' మూవీలో కూడా నటిస్తోంది. పీరియాడిక్ జోనర్‌లో రూపొందుతున్న ఈ చిత్రంలో ప్రిన్సెస్ పాత్రలో కనిపించనుంది. నభా రీఎంట్రీలో ఈ రెండు సినిమాల ద్వారా ఎలా మెప్పిస్తుందో చూడాలి.

# కియరా స్టన్నింగ్ బ్యాక్ లెస్ బాడీకాన్ లుక్



కియారా అద్వానీ నెవ్వర్ బిఫోర్ లుక్ తో హెడ్ టర్నర్ గా మారింది. ఈ బ్యూటీ లేటెస్ట్ క్ లెస్ బాడీకాన్ లుక్ కుర్రకారుకు చెమటలు పట్టిస్తోందంటే అతిశయోక్తి కాదు. కియరా ఫ్యాషన్ సెన్స్, బహిరంగ ప్రదర్శనలు, ఫోటోషూట్‌లు ఎప్పటికీ హాట్ టాపిక్స్. తాజాగా ఈ బ్యూటీ బ్యాక్‌లెస్ ఫాక్స్ లెదర్ వేషధారణలో మెరుపులు మెరిపించింది. స్మోకీ ఐస్... చంకీ యాక్సెసరీస్ తో కియరా స్టన్నర్ గా కనిపిస్తోంది. కియరా తో పాటు ఈ ఫోటోషూట్ లో హాట్ లేడీస్ కరీనా కపూర్ ఖాన్, సుహానా ఖాన్ కూడా ఉన్నారు. ప్రస్తుతం ఈ అద్భుతమైన ఫోటోషూట్ ఇంటర్నెట్ లో నిప్పులు చెరుగుతోంది. కియరా స్టన్నింగ్ లుక్ కి ఫ్యాన్స్ ఫిదా అయిపోయామని ప్రశంసిస్తున్నారు. బ్యాక్ లెస్ బాడీ కాన్ లుక్ లో కియరా టూమచ్ హాలిగా ఉందంటూ కామెంట్ చేస్తున్నారు. తన కోసం లవ్, హార్ట్ ఈమోజీలను షేర్ చేస్తున్నారు.కియారా అద్వానీ ఇటీవల తన 33వ పుట్టినరోజును జరుపుకుంది. భర్త సిద్ధార్థ్ మల్హోత్రా నుండి హృదయపూర్వక పుట్టినరోజు శుభాకాంక్షలు అందుకోగా, అభిమానుల నుంచి విషెస్ వెల్లువెత్తాయి. జూలై 31, బుధవారం నాటికి కియరాకు 33 ఏళ్లు నిండాయి. కియరా పుట్టినరోజు సందర్భంగా శంకర్ గేమ్ ఛేంజర్ పోస్టర్‌ను విడుదల చేసారు. ప్రొడక్షన్ హౌస్ ఈ చిత్రంలో కియారా పాత్ర పేరు జాబిలమ్మ అని వెల్లడించింది. మరోవైపు కియారా క్యూలో వరుస సినిమాలు ఉన్నాయి. రణవీర్ సింగ్ సరసన కియరా డాన్ 3 లో నటించనుంది. హృతిక్ రోషన్, ఎన్టీఆర్ నటిస్తున్న వార్ 2 లో కూడా కియరా ఒక కథానాయికగా నటిస్తోంది. వరుసగా క్రేజీ పాన్ ఇండియా చిత్రాలతో క్షణం తీరిక లేనంత బిజీగా ఉంది.

# సమంత మరో రెండు కూడానా ?



ఏళ్ల క్రితం హీరో హీరోయిన్ గా ఎంట్రీ ఇచ్చే టైం లో కూడా సౌత్ స్టార్ గా ఒక రేంజ్ కి వెళ్తుందని ఊహించి ఉండదు స్టార్ హీరోయిన్ సమంత. కెరీర్ మొదలు పెట్టి 15 ఏళ్లు అవుతున్నా ఇప్పటికీ తన గ్లామర్ తో యాక్టింగ్ తో ప్రేక్షకులను ఆకట్టుకుంటూ వస్తుంది సమంత. హీరోయిన్ గా కెరీర్ పీక్స్ లో ఉన్న టైం లోనే ఒక హీరోని ప్రేమించి పెళ్లాడి.. 3 ఏళ్లలోనే డైవర్స్ తీసుకున్న సమంత ఆ తర్వాత మయోసైటిస్ వ్యాధి వల్ల సినిమాలకు దూరమైంది.

ఐతే ఎంత వెనక్కి వెళ్తుందో అంతే ఫోర్స్ గా దూసుకొస్తుంది సమంత. ఇప్పుడు అన్ని సమస్యలను సాల్వ్ చేసుకుని మళ్లీ వెండితెర మీద సత్తా చాటాలని చూస్తుంది. సమంత ప్రస్తుతం బాలీవుడ్ లో సిటాడెల్ హన్నీ బన్నీ సీరీస్ లో నటించింది. వరుణ్ ధావన్ తో కలిసి స్క్రీన్ షేర్ చేసుకున్న అమ్మడు సీరీస్ లో హైలెట్ అవుతుందని అంటున్నారు. ఇదిలా ఉంటే సమంత సొంత బ్యానర్ పెట్టి మా ఇంటి బంగారం అనే సినిమా మొదలు పెట్టింది. ఆ సినిమా షూటింగ్ సీక్రెట్ గా జరుగుతుందని టాక్. ఐతే సమంత ఏదో సరదాగా కాదు సీరియస్ గానే ప్రొడ్యూసర్ గా కొనసాగాలని అనుకుంటుంది. మొదటి ప్రాజెక్ట్ గా బంగారం చేస్తున్న అమ్మడు అది పూర్తి కాకుండానే మరో రెండు సీరీస్ లను నిర్మించేలా ప్లాన్ చేస్తుందట. బాలీవుడ్ దర్శక ద్వయం రాజ్ అండ్ డీకే లతో కలిసి సమంత రెండు వెబ్ సీరీస్ లను నిర్మిస్తుందని టాక్. ఆ వెబ్ సీరీస్ లకు సమంత సహ నిర్మాతగా ఉండాలని చూస్తుంది. తనకు ఇంత ప్రేమ అందించిన సినీ పరిశ్రమకు రిటర్న్ గిఫ్ట్ గా ఇందులో సంపాదించిన మొత్తాన్ని ఇందులోనే ఖర్చు పెట్టాలని డిసైడ్ అయ్యింది సమంత. ఐతే సౌత్ హీరోయిన్స్ ప్రొడ్యూసర్ గా రాణించిన సందర్భాలు చాలా తక్కువ. బాలీవుడ్ లో అయితే హీరోయిన్స్ నటిస్తూనే నిర్మాతగా మారి మంచి సినిమాలు చేస్తుంటారు. వారి బాటలోనే సమంత ఏదో పార్ట్ టైం ప్రొడ్యూసర్ గా కాకుండా ఫుల్ టైం ప్రొడ్యూసర్ గా కొనసాగించాలని చూస్తుంది. సమంత కొత్త టర్న్ కచ్చితంగా ఆమెను ప్రేక్షకులకు దగ్గర చేస్తుందని చెప్పొచ్చు.




# డబుల్ ఇస్మార్ట్ బిజినెస్.. సేఫ్ జోన్ లోనే..

రామ్ పోతినేని, పూరి జగన్నాథ్ కలయికలో వస్తోన్న డబుల్ ఇస్మార్ట్ మూవీ ఆగష్టు 15న థియేటర్స్ లోకి రాబోతోంది. పాన్ ఇండియా రేంజ్ ఐదు భాషలలో ఈ చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకి తీసుకొని వస్తున్నారు. రామ్, పూరి కాంబినేషన్ లో వచ్చిన సూపర్ హిట్ మూవీ ఇస్మార్ట్ శంకర్ కి సీక్వెల్ గా వస్తూ ఉండటంతో డబుల్ ఇస్మార్ట్ పైన ఎక్స్ పెక్టేషన్స్ పెరిగిపోయాయి. ఈ సినిమా నుంచి వచ్చిన సాంగ్స్ కి కూడా మంచి రెస్పాన్స్ వచ్చింది. మాస్ యాక్షన్ కమర్షియల్ చిత్రంగా ప్రేక్షకుల ముందుకి డబుల్ ఇస్మార్ట్ మూవీ రాబోతోంది. ఈ మూవీ ప్రమోషన్స్ ఇప్పటికే స్టార్ట్ అయ్యాయి. త్వరలో ట్రైలర్ రిలీజ్ కి ప్లానింగ్ జరుగుతోంది. ఈ సినిమా థీయాట్రికల్ రైట్స్ ని ప్రైమ్ షో ఎంటర్టైన్మెంట్స్ నిరంజన్ రెడ్డి 55 కోట్లకి అన్ని భాషలకి కలిపి కొనుగోలు చేసారంట. ఇప్పుడు నాన్ థీయాట్రికల్ రైట్స్ కూడా అమ్ముడైపోయాయని తెలుస్తోంది. ఈ సినిమాకి ఏకంగా 76 కోట్లు నాన్ థీయాట్రికల్ రైట్స్ ద్వారా పూరి టీమ్ కి వచ్చినట్లు సమాచారం. సౌత్ భాషల డిజిటల్ రైట్స్ అన్ని కలిపి 33 కోట్ల భారీ మొత్తానికి ప్రముఖ ఓటీటీ సంస్థ కొనుగోలు చేసిందంట. హిందీ శాటిలైట్, డిజిటల్ రైట్స్ కలిపి 35 కోట్లకి వెళ్లాయంట. ఆడియో రైట్స్ ని 8 కోట్లకి అమ్మినట్లు తెలుస్తోంది. ఈ లెక్కన మొత్తం నాన్ థీయాట్రికల్ బిజినెస్ ద్వారా పూరి కనెక్ట్స్ కి 76 కోట్ల ఆదాయం వచ్చినట్లు అర్ధమవుతోందిపెట్టిన పెట్టుబడి దాదాపు నాన్ థియేట్రికల్ రైట్స్ ద్వారానే రికవరీ అయినట్లు తెలుస్తోంది. అంటే మేకర్స్ టేబుల్ ప్రాఫిట్ లోనే సేఫ్ జోన్ లోనే ఉన్నారని చెప్పవచ్చు. రామ్ పోతినేని కెరియర్ లోనే హైయెస్ట్ బిజినెస్ డబుల్ ఇస్మార్ట్ కి జరిగింది.

థీయాట్రికల్, నాన్ థీయట్రికల్ బిజినెస్ కలిపితే 130ం కోట్ల వరకు లెక్కలు తేలాయి. రామ్ కెరియర్ లో స్కంద మూవీపైన హైయెస్ట్ బిజినెస్ జరిగింది. ఆ సినిమా బిజినెస్ డీల్స్ ని డబుల్ ఇస్మార్ట్ బ్రేక్ చేసింది. ఈ సినిమాతో 100ం కోట్ల కలెక్షన్స్ అందుకోవాలనే టార్గెట్ పెట్టుకున్నారు. అదే జరిగితే రామ్ కెరియర్ లోనే బిగ్గెస్ట్ హిట్ గా డబుల్ ఇస్మార్ట్ సినిమా నిలుస్తుంది. ఆగష్టు 15న రిలీజ్ కాబోయే డబుల్ ఇస్మార్ట్ కి పోటీగా మిస్టర్ బచ్చన్ ప్రేక్షకుల ముందుకొస్తోంది. అలాగే హిందీలో కూడా కొన్ని సినిమాలు రిలీజ్ కాబోతున్నాయి.

# భాగ్యశ్రీ నడుముపై రవితేజ ముద్దు అదిరిపోయిందంతే!



టాలీవుడ్ మాస్ మహారాజా రవితేజ వరుస సినిమాలతో దూసుకెళ్తున్న విషయం తెలిసిందే. రిజల్ట్ తో సంబంధం లేకుండా మూవీల్లో నటిస్తున్న ఆయన.. త్వరలో మిస్టర్ బచ్చన్ చిత్రంతో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమవుతున్నారు. స్టార్ డైరెక్టర్ హరీష్ శంకర్ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమా షూటింగ్ ఇప్పటికే కంప్లీట్ అయింది. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ వర్క్స్ జరుపుకుంటోంది. ఆగస్టు 15వ తేదీన థియేటర్లో విడుదల కానుంది. అయితే మాస్ యాక్షన్ ఎంటర్టైనర్ మిస్టర్ బచ్చన్ తో మరాఠీ బ్యూటీ భాగ్య శ్రీ బోర్సే హీరోయిన్ గా టాలీవుడ్ లోకి ఎంట్రీ ఇవ్వనుంది. ఆడియన్స్ లో భారీ అంచనాలు నెలకొల్పిన ఈ మూవీ నుంచి ఇప్పటికే రిలీజ్ అయిన ప్రమోషనల్ కంటెంట్ మంచి రెస్పాన్స్ అందుకుంది. ఇప్పటివరకు మూవీ నుంచి వచ్చిన రెండు సాంగ్స్ చార్ట్ బస్టర్స్ గా నిలిచాయి. ప్రేక్షకుల నుంచి సాలిడ్ రెస్పాన్స్ అందుకున్నాయి. మిక్కీ జె మేయర్ మ్యూజిక్ కు అంతా ఫిదా అయిపోయారు. ఫ్యాన్స్ మెలోడియస్ సాంగ్ సితార్, మాస్ మసాలా సాంగ్ రెప్పల్ డప్పుల్.. ఇప్పటికీ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. రవితేజ, భాగ్య శ్రీ బోర్సే కెమిస్ట్రీపై ప్రశంసలు కురుస్తున్నాయి. ఇద్దరూ ఉన్న సినిమా పోస్టర్లు.. ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. ఇప్పుడు కొత్త పోస్టర్.. సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది. అందులో రవితేజ, భాగ్యశ్రీ ఓ రేంజ్ లో ఉన్నారు. ఇద్దరూ రొమాంటిక్ మోడ్ లో ఉన్నట్లు కనిపించారు. భాగ్యశ్రీ నడుముపై రవితేజ ముద్దుపెడుతున్న స్టిల్.. వేరే లెవెల్ లో ఉంది. పోస్టర్ తో జిక్కీ రొమాంటిక్ సాంగ్ రిలీజ్ డేట్ ను అనౌన్స్ చేశారు మేకర్స్. ఆగస్టు 2వ తేదీన విడుదల చేయనున్నట్లు తెలిపారు. పోస్టర్ ను చూస్తుంటే.. పాట ఎలాంటి రొమాంటిక్ ఫీల్ లో రాబోతుందో క్లియర్ గా అర్థమవుతుంది. రొమాంటిక్ పాట మీ ప్లేలిస్ట్ లో టాప్ గా నిలుస్తుందని మేకర్స్ హైప్ క్రియేట్ చేశారు. దీంతో సాంగ్ కోసం వెయిటింగ్ అంటూ ఫ్యాన్స్ కామెంట్స్ పెడుతున్నారు. స్పార్క్ ఉన్న సాంగ్ ఇక సినిమా విషయానికొస్తే.. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్ పై టీజీ విశ్వప్రసాద్ గ్రాండ్ గా నిర్మిస్తున్నారు. సినిమాటోగ్రాఫర్ గా అయాంక్ బోస్ వ్యవహరిస్తున్నారు. ప్రొడక్షన్ డిజైనర్ గా బ్రహ్మ కడలి.. ఎడిటర్ గా ఉజ్వల్ కులకర్ణి పనిచేస్తున్నారు. సచిన్ ఖేడేకర్, సత్య, నెల్లూరు సుదర్శన్ తో పాటు పలువురు కీలక పాత్రలు పోషిస్తున్నారు. మరి ఇండిపెండెన్స్ కానుకగా రిలీజ్ కానున్న ఈ సినిమా ఎలాంటి హిట్ అవుతుందో చూడాలి.